18వ వసంతంలోకి
సూర్య
వైయస్సార్ కడప జిల్లా / అన్నమయ్య జిల్లా
మంగళవారం 4 ఫిబ్రవరి 2025 : పేజీలు 8

## రాజంపేట లో ప్రశాంత వాతావరణం నెలకొల్పాలి

**-ఏఎస్పీని తెదేపా పార్లమెంట్ అధ్యక్షులు చమర్తి జగన్ మోహన్ రాజు**



**రాజంపేట, మేజర్ న్యూస్:** రాజంపేట నియోజకవర్గంలో ప్రశాంత వాతావరణంలో ప్రజలు జీవించేలా చర్యలు తీసుకోవాలని, అసాంఘిక కార్యక్రమాలపై ఉక్కుపాదం మోపాలని రాజంపేట ఏఎస్పీ మనోజ్ రామ్నాథ్ హెగ్దే కు రాజంపేట పార్లమెంట్ టిడిపి అధ్యక్షులు చమర్తి జగన్మోహన్ రాజు సూచించారు. సోమవారం అన్నమయ్య జిల్లా, రాజంపేట సబ్ డివిజన్ ఏఎస్పీగా బాధ్యతలు స్వీకరించిన మనోజ్ రామనాథ్ హెగ్దే నీ మర్యాదపూర్వకంగా తెలుగుదేశం పార్టీ పార్లమెంట్ అధ్యక్షులు చమర్తి జగన్ మోహన్ రాజు కలిశారు. ఈ సందర్భంగా చమర్తి పలు సమస్యలను ఏఎస్పీ దృష్టికి తీసుకువెళ్లి పరిష్కరించాలని కోరారు. మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ చమర్తి సురేష్ రాజు, బిజెపి పార్లమెంటు యువ నాయకుడు చమర్తి మహేష్ రాజు,పార్లమెంట్ కార్యనిర్వాహక కార్యదర్శి కొవ్వూరు సుబ్రహ్మణ్యం నాయుడు, మండల ఉపాధ్యక్షులు సతీష్ రాజు, తదితరులు పాల్గొన్నారు.

## జడ్పీటిసి ఇంటిపై జరిగిన దాడికి టిడిపికి సంబంధం లేదు

**-రెడ్డయ్య కుటుంబ సభ్యులకు ఎంతోమంది వ్యక్తిగత శత్రువులు ఉన్నారు,,**

**-బాధిత మహిళకు న్యాయం చేయాలని అధికారులను ఆదేశించాం**

**- తెలుగుదేశం పార్టీ పై బురద జల్లెందుకు వైసిపి ప్రయత్నం**

**- మంత్రి పై,టిడిపి పార్టీ పై అసత్య ఆరోపణలు చేస్తే సహించబోం**

**- వ్యక్తిగత కక్షలను రాజకీయా రంగు పూలమడం తగదు,,**



**లక్కిరెడ్డిపల్లి, మేజర్ న్యూస్:**లక్కిరెడ్డిపల్లి మండలం జాంద్ర పల్లిలో వైఎస్సార్ సీపీ జడ్పీటీసీ సభ్యురాలు రమాదివి ఇంటి పై జరిగిన దాడికి తెలుగుదేశం పార్టీకి ఎటువంటి సంబంధం లేదన్నారు లక్కిరెడ్డీ పల్లి తెలుగుదేశం పార్టీ ఇన్చార్జి యనమల మదనమోహన్ మండల టిడిపి సీనియర్ నాయకులు ఎర్రగుడి చంద్రశేఖర్ రెడ్డి.సిద్దక వెంకట్రాంరెడ్డి అన్నమయ్య జిల్లా లక్కిరెడ్డిపల్లి మండల తాహసిల్దార్ కార్యాలయందగ్గర వారు మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ అభివృద్ధి పైన దృష్టి సారించాలని, ఎవరి పైన ఎటువంటి రాజకీయకక్ష్య సాధింపు చేయలేదన్నారు. మాజీ ఎంపీపీ అంపాబత్తిన మిగతా 2లో

## భూమి మీదే..కానీ ఆక్రమించుకున్నోళ్లు అనుమతించాలి




**-ఆన్లైన్ చేయమంటే సెటిల్మెంట్ చేసుకోపోండంటున్న తహసీల్దారు,,,**

**-అంతా నా ఇష్టం అంటున్న అధికారి,,**

**-అసలైన పట్టాదారులకు లభించని న్యాయం,,,**

**-నిబంధనలు గాలికి,దొరికిందే చేతికి,,**

**అన్నమయ్య జిల్లా బ్యూరో, మేజర్ న్యూస్:** రాజంపేట తహసీల్దారు కబ్జాదారులకు కొమ్ముగాస్తున్నారు. ఆమె విధి నిర్వహణ తీరు, వ్యవహారశైలి చూస్తే "నాకు నచ్చినట్టు నేనుంటా.. ఇట్స్ మై లైఫ్. నాకు తోచినట్టు చేస్తుంటా.. ఇట్స్ మై లైఫ్" అంటూ "ప్రేమతో రా" సినిమాలో వెంకటేష్ పాడుకున్న పాట గుర్తుకొస్తుంది. బాధితులో, వారికి భరోసా ఇచ్చేవాళ్లో వెళ్లి సమస్య చెబితే నేను న్యాయం చేయలేనని, నాకు నచ్చింది రాస్తానని, తోచింది చేస్తానని, ఉన్నతాధికారులకు చెప్పినా ఏం కాదని, ఒకరికి సమాధానం చెప్పాల్సిన అవసరం నాకు లేదని, మీ భూమిని ఆక్రమించుకున్న వాళ్లతోనే సెటిల్మెంట్ చేసుకోపోండని ఇష్టారాజ్యంగా మాట్లాడుతున్నారు. రాజంపేట మండలంలోని ఆకేపాడు ప్రాంతానికి చెందిన మోదుపోతుల గంగమ్మ అనే మహిళకు ప్రభుత్వం భూమిని కేటాయించింది. రికార్డుల్లో కూడా ఆ విషయం స్పష్టంగా ఉంది. అయితే బతుకు




దెరువు కోసం గల్ఫ్ కు వెళ్లిన ఆమె తిరిగి వచ్చి తన భూమిని సాగు చేసుకోవాలని చూస్తే వేరేవాళ్లు ఆక్రమించుకుని ఉన్నారు. బాధితురాలైన ఆమె తనవాళ్లతోకలిసి తహసీల్దారును కలిస్తే మొదటి సారి వారిని మాట్లాడనివ్వనే లేదు. కబ్జాదారులకు కొమ్ముకాస్తూ వాళ్లను బయటకు తోసేయించినంత పని చేశారు. మళ్లీ రెండోసారి వెళ్తే భూమి మీదే కానీ వేరేవాళ్లు సాగు చేసుకుంటున్నారు కాబట్టి నేనేమీ చేయలేనని చెప్పారు. మీకు ఆన్లైన్ కూడా చేయనని, మీరు కావాలనుకుంటే మీ భూమిని ఆక్రమించుకున్న వారితో సెటిల్మెంట్ చేసుకోవచ్చని ఉచిత సలహా పడేశారు. ఆక్రమించుకున్న వారి అనుమతి ఉంటేనే ఎలాంటి చర్యలైనా తీసుకుంటానని స్పష్టం చేశారు. ఒక మండల మెజిస్ట్రేట్ హోదాలో ఉన్న తహసీల్దారు ఓ కంపెనీ గుమస్తాలాగా మాట్లాడటం ఏమిటని బాధితులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తూ తానేమీ చేయలేనంటూ ఉన్నతాధికారులను కూడా లెక్క చేయకుండా వెర్రెక్కిపోయినట్లు ప్రవర్తిస్తూ సామాన్యులను మిగతా 2లో

## స్మగ్లర్‌తో సహా వాహనము, ఎర్రచందనం దుంగలు స్వాధీనం

**పీలేరు మేజర్ న్యూస్:**పీలేరు ఫారెస్ట్ రేంజ్ అధికారి బి.ప్రియాంక తెలిపిన కథనం మేరకు పీలేరు-తలపల మార్గం గూండా ఎర్రచందనం అక్రమ రవాణా అవుతున్నట్లు సమాచారం అందడంతో ఆదివారం రాత్రి నుంచి తాము తమ సిబ్బందితో పీలేరు మండలం జాండ్ల గ్రామంలో వాహనాల తనిఖీ చేపట్టామన్నారు. ఈ క్రమంలో సోమవారం ఉదయం ఐదు గంటల ప్రాంతంలో తలుపుల గ్రామం నుంచి పీలేరు వైపు వస్తున్న 7180 నెంబరు గల మారుతి కారును తాము ఆపినా ఆగకుండా పీలేరు వైపు వేగంగా వెళ్ళిపోయిందన్నారు. దీంతో తాము ఆ కారును వెంబడించి పీలేరు మండలం గూడరేవుపల్లి గ్రామం వద్ద అటకాయించి అందులోని వ్యక్తిని అదుపులోకి తీసుకున్నామన్నారు. కారులోని వ్యక్తి తమిళనాడు రాష్ట్రం మిగతా 2లో





### లక్కిరెడ్డిపల్లె జెడ్‌పిటిసి, మాజీ ఎంపిపి ఇంటిపై దాడి

## సిగ్గుమాలిన చర్య

**- బిసిలకు రక్షణ చట్టం తెస్తామనిచెప్పి.. బిసిలపైనే భౌతిక దాడులకు పాల్పడడం దారుణం**

**-నిందితులను తక్షణమే అరెస్ట్ చేయాలి**

**- వైఎస్ఆర్ సిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గడికోట శ్రీకాంత్ రెడ్డి**

**లక్కిరెడ్డిపల్లి మేజర్ న్యూస్:** లక్కిరెడ్డిపల్లె జెడ్‌పిటిసి రమాదేవి, మాజీ ఎంపిపి రెడ్డెయ్య ఇంటిపై, కుటుంభంపైన దాడి చేయడం అమానుషం, సిగ్గుమాలిన చర్య అని వైఎస్ఆర్ సిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గడికోట శ్రీకాంత్ రెడ్డి అన్నారు.లక్కిరెడ్డిపల్లి మండలం జాంద్రపల్లి లో సోమవారం జెడ్ పి టి సి రమాదేవి ,మాజీ ఎంపిపి అంపాబత్తిన రెడ్డెయ్య కుటుంబాన్ని స్థానిక మిగతా 2లో

## కమనీయం శ్రీవీరభద్రస్వామి కళ్యాణం

**-కన్నుల పండువగా గ్రామోత్సవం**

**-నేడు మహా కుంబ నివేధన**

**పులివెందుల మేజర్ న్యూస్:** పులివెందుల పట్టణంలోని తూర్పు ఆంజనేయస్వామి ఆలయ సమీపంలో ఉన్న శ్రీవీరభద్రస్వామి ఆలయంలో సోమవారం భద్రకాళీ సమేత వీరభద్రస్వామి కళ్యాణం కన్నుల పండుగలా నిర్వహించారు. ఆలయ చైర్మన్ గూడూరు గురుప్రసాద్ ఆధ్వర్యంలో అర్చకులు బసవరాజు, రుద్రమూర్తిలు స్వామి వారి కళ్యాణాన్ని శాస్త్రోయుక్తంగా నిర్వహించారు. ముందుగా స్వామి వారి మూలవిరాట్కు అభిషేకాలు నిర్వహించి భస్మాలంకరణ చేశారు. సాయంత్రం వీరభద్రస్వామి గ్రామోత్సవం బ్యాండు వాయిద్యాల మధ్య వైభవంగా నిర్వహించారు. వీరభద్రస్వామి, శివుడు, భద్రకాళి వేషదారణలు ప్రత్యేక మిగతా 2లో





సూర్య

మంగళవారం
4 ఫిబ్రవరి 2025

## మహిళా వైద్యుల సేవలు అమూల్యమైనవి

**- బిజెపి నాయకులచే ఘనసన్మానం**



**బి.కొత్తకోట,మేజర్ న్యూస్ :** సమాజంలో వైద్యవృత్తి మహోన్నతమైనదని బిజెపి నాయకులు పేర్కొన్నారు.జాతీయ మహిళా వైద్యుల దినోత్సవాన్ని పురస్కరించుకొని సోమవారం బి.కొత్తకోటలోని ప్రభుత్వ వైద్యశాలలో విధులు నిర్వహిస్తున్న మహిళా వైద్యులు హసీనా మరియు ఇతర వైద్యులకు మండల బిజెపి నాయకులు ఘనంగా సత్కరించి,శుభాకాంక్షలు తెలియజేశారు.నిరంతరం రోగులకు వైద్యసేవలు అందిస్తూ,వృత్తిలో అంకితభావంతో పనిచేస్తున్న వైద్యుల పాత్ర అమోఘమన్నారు.ఎంతోమంది ప్రాణాపాయ స్థితిలో ఉన్న వారికి వైద్యం అందించి పునర్జన్మ అందిస్తున్న వైద్యులు ప్రత్యక్ష దైవంతో సమానమన్నారు.ఈ కార్యక్రమంలో బిజెపి సీనియర్ నాయకులు గోరంట్ల రమేష్,శీలం రంగారెడ్డి,మురళి, ప్రసాద్,కృష్ణమూర్తి,నరేష్ మరియు ఇతర కార్యకర్తలు పాల్గొన్నారు.

## చైతన్య స్వచ్ఛంధ సంస్థలో ఘనంగా వసంత పంచమి వేడుకలు

**- ముఖ్యఅతిథిగా హాజరైన ధాత్రి ఫౌండేషన్ వ్యవస్థాపకులు డాక్టర్ స్వాతి చక్రపాణి**

మదనపల్లె,మేజర్ న్యూస్ : చైతన్య స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో నడపబడుతున్న ముత్తు ఆంగ్ల మాధ్యమ పాఠశాలలో వసంత పంచమిని పురస్కరించుకొని వసంత పంచమి శు




భాకాంక్షలు తెలియజేశారు.అనంతరం సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు ఎంపీ ఆనందన్ చిన్నారులకు అక్షరాభ్యాసం చేయించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మదనపల్లె ధాత్రి ఫౌండేషన్ అధినేత డాక్టర్ స్వాతి చక్రపాణి విచ్చేసి పిల్లలకు వసంత పంచమి శుభాకాంక్షలు తెలియజేసి అలాగే స్వాతి కుమారుడు కార్తికేయ పుట్టినరోజు సందర్భంగా ముత్తు ఆంగ్ల మాధ్యమ పాఠశాలలోని పిల్లలకు 100 ఎగ్జామ్ పాడ్స్,పౌచులు,విద్యాసామాగ్రిని అందజేశారు.ధాత్రి ఫౌండేషన్ డాక్టర్ స్వాతి మాట్లాడుతూ చైతన్య స్వచ్ఛంద సేవా సంస్థ చేస్తున్న సేవలను కొనియాడారు.అలాగే మదనపల్లె ప్రభుత్వ ఆసుపత్రి విధులు నిర్వహిస్తున్నటువంటి డాక్టర్ సాయి కిషోర్ ముత్తు ఆంగ్ల మాధ్యమ పిల్లల కోసమై పుస్తకాలు వితరణ చేశారు.అభినవ సమసమాజ నిర్మాణకర్త వెంకట్ సతీమణి కీర్తిశేషులు భాగ్యవతి మొదటి వర్ధంతి వేళ అన్నదాన వితరణ చేసి వారి యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు.

## ఘనంగా తల్లికి వందనం, వసంత పంచమి వేడుకలు



**రైల్వేకోడూరు మేజర్ న్యూస్:** స్థ రైల్వేకోడూరు, గాంధీనగర్ నందలి విజడమ్ సీబీఎస్ఈ స్కూల్ నందు ఘనంగా వసంత పంచమిని పురస్కరించుకొని తల్లికి వందనం, నూతన విద్యార్థులకు అక్షరభాస్య కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు,ఈ కార్యక్రమానికి విజ్డ్మ విద్యాసంస్థల ఛైర్మెన్ టీ ప్రదీప్ , ముఖ్యఅతిథిగా హజరై తల్లికి వందనం విశిష్టతను మరిము తల్లి ప్రాముఖ్యతను విద్యార్థులకు వివరించారు. వసంతపంచమి పర్వదినంగా, సరస్వతిపూజ నిర్వహించి, 'కొత్త విద్యార్థులకు అక్షరభాస్య కార్యక్రము నిర్వహించారు. ఈ కార్యక్రమంలో విశేడమే విద్యాసంస్థల ఛైర్మెన్ ప్రదీప్ ,అడమిన్ డైరెక్టర్ మదన్ మోహన్, (ప్రిన్సిపాల్ ప్రిమారక మరియు పాఠశాల సిబ్బంది, విద్యార్థులు. వారి తల్లిదండ్రులు పాల్గోని విజయమతం చేశారు.

## మాధురి స్కూల్ నందు సరస్వతి దేవి విగ్రహ ప్రతిష్ట



**సుండుపల్లి మేజర్ న్యూస్:** వసంత పంచమి సందర్భంగా మాధురి ఇంగ్లీష్ మీడియం స్కూల్ నందు సరస్వతి దేవి విగ్రహ ప్రతిష్ట మరియు విద్యార్థులచే అక్షరాభ్యాసం చేయించడం జరిగింది. అలాగే మాధురి ఇంగ్లీష్ మీడియం స్కూల్ డైరెక్టర్ డాక్టర్ రేపటి సుధాకర్ మొదట పూజలు నిర్వహించి విగ్రహ ప్రతిష్ట చేయడం జరిగింది విద్యార్థుల యొక్క తల్లిదండ్రులు మరియు విద్యార్థిని విద్యార్థులు మాధురి స్కూల్ అధ్యాపక బృందం పాల్గొన్నారు

## అంతర్జాతీయ సహకార సంవత్సర గోడపత్రికను ఆవిష్కరించిన కలెక్టర్

**రాయచోటి,మేజర్ న్యూస్:** ఐక్యరాజ్యసమితి, 2025వ సంవత్సరాన్ని అంతర్జాతీయ సహకార సంవత్సరంగా గుర్తించిన నేపథ్యంలో సోమవారం ఉదయం రాయచోటి కలెక్టరేట్లోని పి జి ఆర్ ఎస్ హాల్లో జిల్లా సహకార శాఖ ఆధ్వర్యంలో రూపొందించిన గోడ పత్రికను జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ 2025వ సంవత్సరాన్ని ఐక్యరాజ్యసమితి అంతర్జాతీయ సహకార సంవత్సరంగా గుర్తించిందని, "సహకార సంఘాలు మెరుగైన ప్రపంచాన్ని నిర్మిస్తాయి" అనే ఐక్యరాజ్యసమితి ఈ సంవత్సరానికి ప్రకటించిందన్నారు. 2025వ సంవత్సరం జిల్లాలో సహకార కార్యక్రమాలను కేంద్ర మరియు రాష్ట్ర ప్రభుత్వాలు అమోదించిన విధంగా జరపాలని జిల్లా సహకార శాఖ




అధికారిని మరియు ఆ శాఖ సిబ్బందిని ఆదేశించారు.ఈ కార్యక్రమంలో జిల్లా సంయుక్త కలెక్టర్ ఆదర్శ రాజేంద్రన్, రాయచోటి ఆర్డిఓ శ్రీనివాస్, ఎస్ డి సి రమాదేవి, జిల్లా సహకార శాఖ అధికారి గురు ప్రకాష్, తదితరులు పాల్గొన్నారు.

## ఎర్రచందనం దుంగలు స్వాధీనం

**(మొదటి పేజీ తరువాయి)**తిరువన్నామలై జిల్లా, కొల్లూరు తాలూకా, నమ్మియం పొట్టు పోస్టు, వల్లియర్ గ్రామానికి చెందిన ఎ.విజయ్ కాంత్(28) గా తేలిందన్నారు.అతనిని అదుపులోకి తీసుకొని కారును తనిఖీ చేయగా అందులో 36 కిలోల బరువు ఉన్న మూడు ఎర్రచందనం దుంగలు లభ్యమయ్యాయి అన్నారు. దీంతో తాము అతనిని అదుపులోకి తీసుకొని వాహనాన్ని స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేశామన్నారు.ఈ దాడిలో పీలేరు ఫారెస్ట్ సెక్షన్ అధికారి సబిహా సుల్తానా, బొంత కనుమలోని బేస్ క్యాంప్ ప్రొటెక్షన్ వాచర్లు పాల్గొన్నట్లు ఆమె వివరించారు.స్వాధీనం చేసుకున్న ఎర్రచందనం దుంగల విలువ సుమారు లక్ష ఉంటుందని ఆమె తెలిపారు. తాము పట్టుకున్న స్మగ్లరును తిరుపతిలోని ఎర్రచందనం ప్రత్యేక కోర్టు న్యాయమూర్తి ముందు హాజరు పరిచామని వివరించారు.

## కమనీయం శ్రీవీరభద్రస్వామి కళ్యాణం

**(మొదటి పేజీ తరువాయి)**ఆకర్షణగా నిలిచాయి. గ్రామోత్సవం వెంబడి మహిళలు కళశాలు పట్టుకొని ముందుకు కదిలారు. నేడు మంగళవారం స్వామివారికి ఉదయం విశేష పూజల అనంతరం మహా కుంభ నివేదన నిర్వహించి భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించనున్నారు. కార్యక్రమంలో బలిజ సంఘ నాయకులు, వీరశైవ గురుజంగమ నాయకులు, ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.

## సిగ్గుమాలిన చర్య

**(మొదటి పేజీ తరువాయి)**నాయకులతో కలసి శ్రీకాంత్ రెడ్డి పరామర్శించారు.ఇంటిలో ధ్వంసం అయిన వస్తువులను, కాల్చివేసిన బుల్లెట్ బైక్ ను పరిశీలించారు. బాధిత కుటుంభానికి తోడుగా ఉంటామని, భయపడాల్సిన పని లేదని ఆయన భరోసా నిచ్చారు.ఈ సందర్భంగా మీడియాతో శ్రీకాంత్ రెడ్డి మాట్లాడుతూ బిసి నాయకుడు అంపాబత్తిన రెడ్డెయ్య సుమారు 15 ఏళ్ళు సర్పంచ్ గా,ఐదేళ్ల క్రితం ఎంపీపీగా, ప్రస్తుతం వారి సతీమణి రమాదేవి జెడ్ పి టిసి గా కొనసాగుతు న్నారన్నారు. వారి గ్రామంలో ప్రభుత్వం కేటాయించే నిధులతో పాటు కొంత నిధులు కలిపి గ్రామాబివృద్ధికి పరితపిస్తున్న వ్యక్తి మాజీ ఎంపిపి రెడ్డెయ్య అని అన్నారు. బీసీల రక్షణ చట్టం తెస్తామన్న కూటమినాయకుల మాటలు ఏమయ్యాయి? ఇది భక్షక చట్టం కాదా? అని ఆయన ప్రశ్నించారు. అధికారం ఉంది కదా అని రాజకీయాలతో, ద్వేషాలుతో ఇళ్లలోకి చొరబడి మహిళలుపైన దాడులు చేసి భీభత్సం చేయడం ఏంటని ఆయన ప్రశ్నించారు. ఈ పాలనలో సామాన్యులకు రక్షణ లేదు,పసిపిల్లలకు రక్షణ లేదు, మహిళలు రోడ్డుపైకి వచ్చే పరిస్థితి లేదు, వందలవేలమంది మహిళలుఅదృశ్యమవుతున్నారన్నారు.ప్రశ్నిస్తే వారిపై దాడులు చేస్తున్నారన్నారు.ఈ నియోజక వర్గాన్ని గతంలో తాము ప్రశాంతంగా తీర్చి దిద్దివున్నామన్నారు.ఈ రోజు 4లక్షల జనాభా కలిగిన నియోజకవర్గంలో ప్రజల ఆత్మస్థైర్యం దెబ్బతినేవిధంగా కొంతమంది ప్రవర్తిస్తున్నారన్నారు. నలభై,యాభై మంది తాగుబోతులు, గంజాయి త్రాగే వారు అరాచకాలు చేస్తుంటే చూస్తూ ఊరుకుంటామా అని ఆయన హెచ్చరించారు. నియోజకవర్గప్రజల ఆత్మస్థైర్యాన్ని దెబ్బతె స్తుంటే చేతులు కట్టుకుని ఉండమన్నారు. ఇటువంటి దౌర్జన్యాలకు పాల్పడుతున్న వారిని గుర్తిస్తామని, ఇది మంచి పద్ధతి కాదు మంచిగా ఆలోచించుకోండని ఆయన దౌర్జన్యాలకు,అక్రమాలకు పాల్పడుతున్న వారిని హెచ్చరించారు.మహిళలపై దాడికి పాల్పడి, గ్రామంలో అలజడి సృష్టించిన దుండగులను వెంటనే అరెస్టు చేసి కఠిన చర్యలు తీసుకోవాలి. ఇటువంటి సంఘటనలపై సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్‌లు దృష్టి పెట్టాలన్నారు.బిసిబిడ్డ, సుదీర్ఘ రాజకీయాలలో ఉన్న అంపాబత్తిన రెడ్డెయ్య ఇంట్లోకి అక్రమంగా, దౌర్జన్యంగా ప్రవేశించి ఇంట్లోని సామానులను, అద్దాలను ధ్వంసం చేయడమే కాకుండా 80 సంవత్సరాల వయస్సు ఉన్న వారి తల్లిపైన, గర్భవతి అయిన వారి కోడలి పైన దాడి చేసారే మీకు సిగ్గుందా? అని ఆయన ప్రశ్నించారు. ఇటువంటి తాత్కాలిక రాజకీయాలతో మీరు ఏదైనా మీరు లబ్ది పొందవచ్చునో ఏమో కానీ, ఇది సిగ్గుమాలిన చర్య అని అన్నారు.ఈ సంఘటన జరిగిన వెంటనే జిల్లా ఎస్ పి తో కూడా మాట్లాడి దాడికిపాల్పడిన వారిపై కఠినచర్యలు తీసుకోవాలని కోరామన్నారు. గాలివీడులో దాడి జరగకపోయినా దాడిలా చిత్రీకరించి నానా రభస చేశారని, అందుకోసం ప్రత్యేక విమానంలో వచ్చిన డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ఈరోజు బిసి బిడ్డ కోసం నోరు తెరవరా అని ఆయన ప్రశ్నించారు.ఇదా మీరు బిసిలకు రక్షణచట్టం తెస్తామన్నది అని అన్నారు.మేము ప్రజలకు సేవచేయాలన్న దృక్పధంతో ఉన్నామ న్నారు. మీ బెదిరింపులకు, దౌర్జన్యాలకు తాటాకు చప్పుళ్లకు ఆదరం.. బెదరం..ఇంకా రాటుదేలుతామని, తమ పార్టీ కార్యకర్తలు, నాయకు లకు ఎల్లవేళలా తోడుగా,అండగా నిలుస్తామన్నారు. పోలీసులు చట్టపరమైన చర్యలు తీసుకోకపోతే తమ ఆలోచనలును మార్చు కోవాల్సి వస్తుందన్నారు. మారుమూల అడవిలో ఏ సంఘటన జరిగినా దోషులను అరెస్ట్‌చేసే యంత్రాంగం మీ దగ్గర ఉందన్నారు. మంకీ క్యాపులు పెట్టుకొని దాడికి పాల్పడిన వారిని పట్టుకోవడం పోలీసులకు పెద్ద పనేమి కాదని సూచించారు. వారిని అరెస్ట్ చేయకపోతే ప్రజల నైతిక స్థైర్యం కాదు..పోలీసుల నైతిక స్థైర్యం దెబ్బతింటుందన్నారు. ఈ సంఘటనపై జిల్లా అధికారులు, నూతనంగా బాధ్యతలు చేపట్టిన డిజిపిలు చిత్తశుద్ధితో ఆలోచనలుచేసి నిందితులను అరెస్ట్ చేయాలని శ్రీకాంత్ రెడ్డి కోరారు. ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు కార్యకర్తలు నాయకులు పాల్గొన్నారు.

## టిడిపికి సంబంధం లేదు

**(మొదటి పేజీ తరువాయి)** రెడ్డయ్య వారి కుటుంబ సభ్యులు దప్పేపల్లి గ్రామంలో చేసిన దౌర్జన్యాలు అన్ని ఇన్ని కావన్నారు. మహిళలను చూడకుండా ఇష్టానుసారం దుర్భాషలాడడం గడిచిన ఇదేండ్లలో అధికారం అహంకారంతో అక్రమ కేసులు బనాయించి ఎన్నో ఇబ్బందులకు గురి చేశారన్నారు. మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డిగారికి అంపాబత్తిన రెడ్డయ్య కుటుంబానికి ఎటువంటి రాజకీయ కక్షలు ,కానీ వ్యక్తిగత విభేదాలు లేవన్నారు. కేవలం తెలుగుదేశం పార్టీ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ పై బురద చల్లందుకే వైఎస్ఆర్సిపి నేతలు కుట్రలు చేస్తున్నారన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబా బునాయుడు పర్యటన విజయవంతం కావడం, లక్కిరెడ్డిపల్లి మండ లంలో జరిగిన అభివృద్ధి కేవలం కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన ఎనిమిది నెలలోనే తాగునీరు రోడ్లు ఇతర మౌలిక సదుపాయాలలో అభివృద్ధి చేసి చూపించామన్నారు. అదే గ్రామానికి చెందిన పీట్ల వెంకటలక్ష్మమ్మ సంబంధించిన స్థలాన్ని కూడా అక్రమం గా ధోరణంగా ఆక్రమించి రోడ్డు వేశారని మంత్రి మండిపల్లి రాం ప్రసాద్ రెడ్డికి పదేపదే ఆయన దృష్టికి తేవడం జరిగిందన్నారు. దీంతో మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి బాధిత మహిళలకు న్యాయం చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. గతంలో రెడ్డయ్య కుటుంబం ఎంపీపీగా సర్పంచిగా ఇప్పుడు జడ్పిటిసిగా ఉంటూ ఆ గ్రామానికి చెందిన నిరుపేదల భూములు, ప్రభుత్వ భూములు ఆక్రమించుకున్నారని వాటిపైన శ్రీకాంత్ రెడ్డి ఎందుకు ప్రశ్నించలేదని విమర్శించారు. ఈ గ్రామంలో అనేకమంది మహిళల పట్ల అసభ్యంగా ప్రవర్తించడం వీరి కె చెల్లిందన్నారు .అలాంటివారికి అనేక సమస్యలు ఉన్నవారికి ఎవరు దాడి చేశారు తెలుసుకోకుండా కేవలం మంత్రిగారి పైన నెపంవేయడం తలదన్నారు. వ్యక్తిగత విషయాలను రాజకీయ రంగు పురాణం సబబు కాదని హెచ్చరించారు .అంతేకాకుండా ఆయన కొడుకు ఆయనకు మండలంలో ఎన్నో వ్యక్తిగత శత్రువులు వారే ఈ దాడికి పాల్పడి ఉంటారని అన్నారు.మాజీ ఎమ్మెల్యే గడికోట శ్రీకాంత్ రెడ్డి జరిగిన విషయాలను పూర్తిగా తెలుసుకోకుండా మీడియా సమావేశంలో మాట్లాడడం సరికాదు. వారి ప్రభుత్వంలో గంజాయి, అక్రమ మద్యం,ఇసుక మాఫియా,బెట్టింగ్ ను ప్రోత్సహించారని ఆయన గ్రహించాలన్నారు. గత ఐదేళ్లలో ఎన్నో ప్రభుత్వ భూములు తోపాటు మధ్యతరగతి ప్రజల భూములను ఆక్రమించుకోవడం ప్రశ్నించిన వారిపై పోలీసుల ద్వారా బెదిరింపులకు పాల్పడినట్లు బాధితులు మీడియా ఎదుట వాపోయారు. జడ్పిటిసి కుటుంబ సభ్యులవల్ల తమకు ఎప్పుడైనా ప్రాణహాని ఉందని బాధితురాలు మంత్రి జిల్లా ఎస్పీ చొరవ తీసుకొని తమకు న్యాయం చేయాలని విజ్ఞప్తి చేశారు. అనంతరం తహసిల్దార్ కార్యాలయంలోని డీటీకి తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు బాధితులు గతంలో ఆయన చేసిన అక్రమాలు పై చర్యలు తీసుకోవాలని వినతిపత్రాన్ని సమర్పించారు.

## ఆక్రమించుకున్నోళ్లు అనుమతించాలి

**(మొదటి పేజీ తరువాయి)**వేధించుకుతింటున్న ఇలాంటి అధికారిపై ఉన్నతాధికారులు చర్యలు తీసుకోవాలని పలువురు డిమాండ్ చేస్తున్నారు.

**కబ్జాదారులకు అభయ హస్తం:**

ఎక్కడైనా ప్రభుత్వం ఎవరికి భూమి కేటాయిస్తే వారే సాగు చేసుకోవాలి. లేదా డీకేటి భూమిని అమ్మడం కొనడం చట్ట విరుద్ధం. ఒకవేళ అలాంటి పరిస్థితి వస్తే ప్రభుత్వం స్వాధీనం చేసుకునే హక్కు ఉంది. అయితే మోడుపోతుల గంగమ్మ విషయంలో అసలు మేము అమ్మలేదని, వారి దగ్గర ఉన్న అగ్రిమెంట్లు నకిలీవి అని బాధితులు నెత్తి నోరు బాదుకుంటున్న తాహసిల్దార్ కు మాత్రం చీమకుట్టినట్లు కూడా లేదు. పట్టా ఒకరి పేరుతో ఉంది అనుభవంలో మరొకరు ఉన్నారని చెబుతూ పి ఓ టి కేసుగా నమోదు చేసి, ప్రభుత్వం స్వాధీనం చేసుకుంటుంది అని చెబుతుండడం చూస్తుంటే మరి పట్టా ఉన్న బాధితులకు న్యాయం ఎలా జరుగుతుందో సదరు అధికారి చెప్పాలి. మొత్తానికి పేదలకు ఒకలా, పెద్దలకు మరోలా నిర్ణయాలు తీసుకుంటూ అసలైన వారికి శటగోపం పెడుతున్న రాజంపేట తాహసిల్దార్ తీరుపై పలు విమర్శలు వెళ్ళు వెత్తుతున్నాయి. మరి పార్లమెంట్ కేంద్రమైన రాజంపేట లో సామాన్యులకు న్యాయం జరగదని స్పష్టంగా కనిపిస్తుందని బాధితులు ఆవేదన చేస్తున్నారు.

# వీ.హెచ్.పిని గ్రామస్థాయి నుండి బలోపేతం చేయడమే ధ్యేయం



– నూతన కార్యవర్గ సభ్యుల స్పష్టం

**మదనపల్లె టౌన్,మేజర్‌న్యూస్ :** విశ్వహిందూ పరిషత్ ను గ్రామస్థాయి నుండి బలోపేతం చేయడమే లక్ష్యమని నూతన కార్యవర్గ సభ్యులు తెలిపారు. సోమవారం విశ్వహిందూ పరిషత్ జిల్లా సమావేశం మదనపల్లె పట్టణం, నీరుగట్టువారిపల్లి ఆంజనేయస్వామి ఆలయంలో జరిగింది. ఈ కార్యక్రమానికి జిల్లా అధ్యక్షులు గట్టి రామ్మోహన్, జిల్లా కార్యదర్శి సోంపల్లి సురేష్ బాబు,ప్రాంత ధర్మ ప్రసార సహప్రముఖ్ అంకాలయ్య,జిల్లా ఉపాధ్యక్షు రాలు ఎ.సంపూర్ణమ్మ,జిల్లా సహా కార్యదర్శులు కె.వెంకటరమణ రెడ్డి,యిర్రి నాగ ప్రసాద్ నాయుడు,భజరంగదళ్ జె.రెడ్డెప్ప, టి. గాంధి, కోశాధికారి డి.రామమూర్తి హాజరయ్యారు. ఇందులోభాగంగానూతనకమిటీలనుఎన్ను కున్నారు. మదనపల్లెగ్రామీణసహకార్యదర్శిగా బివి. సుబ్బారెడ్డి, గ్రామీణ గోరక్ష ప్రముఖ్ హరి, మదనపల్లె నగరం విశేష సంపర్క ప్రముఖ్ పోలూరి సుధాకర్, మదనపల్లె నగరం సేవ ప్రముఖ్ కుసు జగదీష్, మదనపల్లె భజరంగ్ దళ్ మాపక్షి సూర్యప్రకాష్, బి.కొత్తకోట ప్రఖండ సహకార్యదర్శి హరి,మదనపల్లె గ్రామీణసత్సంగ్‌ప్రముఖ్ సరోజమ్మలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా వారికి బాధ్యతలు అప్పగించడంజరిగింది. ఈసందర్భంగావారు మాట్లాడుతూసనాతన ధర్మ పరిరక్షణ, హిందూ ధార్మికతను పెంపొందించడం విశ్వహిం దూ పరిషత్ ప్రధాన ఉద్దేశ్యమన్నారు. వీ.హెచ్.పి సిద్ధాంతాలను నూతన కమిటీసభ్యులు ప్రజల్లోకి తీసుకెళ్లాలని సూచించారు.

# ఘనంగా అక్షరాభ్యాస మహోత్సవం



**కలికిరి మేజర్‌న్యూస్ :** కలికిరి మండలం రెడ్డి వారి పల్లిలో గల తపస్య పాఠశాలలో ప్రిన్సిపల్ రామాంజులు నాయుడు మరియు ఇంచార్జ్ శివప్రసాద్ ఆధ్వర్యంలో, వసంత పంచమిని పురస్కరించుకొని అక్షరాభ్యాస మహోత్సవం నిర్వహించారు. మొదట గణపతి పూజ, అనంతరం సరస్వతి పూజ నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా రామాంజులు నాయుడు మాట్లాడుతూ హిందూ పురాణాల ప్రకారం మాగశుద్ధ పంచమినాడు, సరస్వతి దేవి జన్మించిన రోజు వసంత పంచమిగా జరుపుకుంటారని అన్నారు. ఈరోజుపిల్లలకి అక్షరాభ్యాసం చేయించడం ద్వారా సరస్వతీ కటాక్షం లభించి, విద్యలో ఉన్నత స్థాయిలో ఉంటారని భావించి ఎలాంటి ముహూర్తం లేకుండా అక్షరాభ్యాసం జరిపిస్తారు అన్నారు. ఇంతటి గొప్ప కార్యక్రమం తమ పాఠశాలలో నిర్వహించడం ఆనందదాయకమన్నారు. ఈ కార్యక్రమంలో మాధవి ప్రేమలత తదితర ఉపాధ్యాయుని ఉపాధ్యాయ బృందం విద్యార్థినీ విద్యార్థులు తల్లిదండ్రులు, బోధనేతర సిబ్బంది పాల్గొన్నారు.

# కేంద్ర బడ్జెట్-2025లో ఏపీకి మరోసారి మొండిచేయి



– కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఎస్.రెడ్డి సాహెబ్ ఆగ్రహం

**మదనపల్లె టౌన్,మేజర్ న్యూస్ :** కేంద్ర బడ్జెట్-2025లో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి మొండిచేయి చూపారని,టీడీపీకి రాజకీయ ప్రయోజనాలే తప్ప రాష్ట్ర ప్రయోజనాలు పట్టవని కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ నాయకులు ఎస్.రెడ్డీ సాహెబ్ విమర్శలు గుప్పించారు. 2025-25 సంవత్సరానికి గానూ కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్లో రాష్ట్రానికి తగినన్ని నిధులు కేటాయించకపోవడంపై రెడ్డీ సాహెబ్ మాట్లాడుతూ రాష్ట్రంలో చంద్రబాబునాయుడు నేతృత్వంలోని కూటమి ప్రభుత్వ చేతగాని తనంగా అభివర్ణించారు. బడ్జెట్లో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రయోజనాలను కేంద్ర ప్రభుత్వం అసలు పట్టించుకోలేదని ఆయన విమర్శించారు. బీహార్ రాష్ట్రంపై కేంద్రం వరాల జల్లు కురిపించిందని గుర్తుచేస్తూ,రాష్ట్రంలో కూటమి సర్కారే ఉన్నా, అందులో టీడీపీకి పదహారు మంది ఎంపీలు ఉన్నా నిధులు తీసుకురావడంలో వారంతా విఫలమయ్యాన్నారు. కేంద్రప్రభుత్వంలో టీడీపీ కూడా భాగస్వామ్య పార్టీనే అన్న విషయాన్ని ఆయన గుర్తుచేశారు. బీహారుతో పోలిస్తే ఏపీకి బడ్జెట్-2025లో దక్కిన వాటా శూన్యమని ఆయన చెప్పు కొచ్చారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి ప్రత్యేక హోదా ఇస్తామని ప్రకటించిన ప్రధానమంత్రి నరేంద్ర మోడీపై చంద్రబాబునాయుడు ఒత్తిడి తీసుకు రావాలని డిమాండ్ చేశారు. ప్రత్యేకహోదా వస్తే పరిశ్రమలు రావడం, ట్యాక్సులు తగ్గడం ద్వారా రైతులకు, నిరుద్యోగులకుఎంతోమేలు జరుగు తుందన్నారు. ఇప్పటికైనా చంద్రబాబునాయుడుప్రత్యేక హోదా సాధించడానికి కృషి చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మైనార్టీ సెల్ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎస్.కే బాషా,సిపిఐ నాయకులు పాల్గొన్నారు.

# జాతీయస్థాయిలో "వి.ఎస్.ఎన్ సిద్ధార్థ విద్యార్థి "లీడ్ ఛాంపియన్ షిప్ 2024 ప్రభంజనం

**పీలేరు మేజర్ న్యూస్ :** విద్యార్థులు తమ ప్రతిభను ఉన్నత స్థాయిలో చాటడం మన రాష్ట్రాన్ని కిగర్వకారణంఅని మండల విద్యాశాఖ అధికారి. వై. లోకేశ్వర్ రెడ్డి అభినందించారు. పీలేరు వి. ఎస్.ఎన్. సిద్ధార్థ పాఠశాలలకు చెందిన చేతన్ విఖ్యాత రెడ్డి ఢిల్లీలో "లీడ్ ఛాంపియన్ షిప్ 2024. పురస్కారాన్నిఅందుకున్న సందర్భంగా ఈరోజు పాఠశాలలో అభినందన సభను ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి పీలేరు మండల విద్యాశాఖ అధికారి ముఖ్యఅతిథిగా పాల్గొని చేతన్ విఖ్యాతిరెడ్డిని గురించి మాట్లాడుతూ చిన్న వయ




సులోనే తన ప్రతిభను కనబరిచి లీడ్ ఛాంపియన్షిప్ 2024 ఈవెంట్లో జాతీయస్థాయిలో ఢిల్లీలో రెండవ బహుమతి అందుకున్న ఈ విద్యార్థిని అభినందించారు. అనంతరం పాఠశాల కరస్పాండెంట్ మాధవి మాట్లాడుతూఇలాంటి విద్యార్థులు తమ పాఠశాలలో ఉండడం పాఠశాల గర్వ కారణమని కొనియాడారు. ఇంతటి గొప్ప స్థాయికి చేరుకోవడంలో ప్రోత్సహించిన పాఠశాల ఉపాధ్యాయులకు తల్లిదండ్రులకి పాఠశాల యాజ మాన్యరాలుకి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు . ఆ తరువాత విద్యార్థికి శాలువా, ప్రశంసా పత్రంతో పాటు జ్ఞాపికనగదుబహుమతినికూడా అందజేశారు. కార్యక్రమంలో స్థానిక పాఠశాల యాజమాన్యాలు మాధవి, విద్యార్థి తల్లిదండ్రులు గౌరీ, ద్వారక నాథ్, ఒలంపియాడ్ ప్రిన్సిపల్ సురేష్, ఉపాధ్యాయులు శ్రావణి ,బాబు రెడ్డి, రెడ్డీ ప్రసాద్, మరియు సి. ఆర్. పి. మురళీధర్ రాజు పాల్గొన్నారు.



# తల్లిదండ్రులు, గురువులు దైవ సమానులు

**రాజంపేట,మేజర్‌న్యూస్ :** జన్మనిచ్చిన తల్లిదండ్రులు, విద్యా బుద్ధులు నేర్పే గురువులు దైవ సమానులని రాజుస్కూల్ సీఈఓ గుంటిమడుగు రఘురామ రాజు, హెచ్ఎం మోహన్ రెడ్డి తెలిపారు. పట్టణంలోని రాజు హైస్కూల్‌లో సోమవారం వసంత పంచమి వేడుకలను ఘనంగా నిర్వహించారు. తొలుత సరస్వతి దేవికి విశేషంగా పూజలు చేసారు. అలాగే విద్యార్థులచే వారి తల్లిదండ్రులకు పాదపూజ చేయించారు. అనంతరం రఘురామ రాజు, మోహన్ రెడ్డి విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడారు. ప్రతి విద్యార్థి తల్లిదండ్రులను, గురువులను గౌరవించాలని తెలిపారు. అప్పుడే మంచి క్రమశిక్షణ అలవడుతుందని, తద్వారా విద్యార్థులు సన్మార్గం వైపు పయనించి ఉజ్వల భవిష్యత్తు కు బాటలు వేసుకోగలరాన్నారు. విద్యార్థులు ఉదయం నిద్ర లేవగానేతల్లిదండ్రులకు పాద నమస్కారం చేయాలని సూచించారు. ఇలా చేయడం వల్ల కూడా విద్యార్థులు మంచి భావాలను, మంచి ఆలోచనా విధాన్నాన్ని అలవారుచుకోగలరని తెలిపారు. ప్రతి విద్యార్థి కూడా చిన్నప్పటి నుంచే ఉన్నత లక్ష్యాన్ని నిర్దేశించుకొని ఆ లక్ష్య సాధనకు కృషి చేస్తే తప్పక విజయం సాధించగలరని ఆకాంక్షించారు. రాజు స్కూల్ లో చదివిన శ్రీపూజ అనే విద్యార్థిని ఐఏఎస్ కావాలన్న లక్ష్యాన్ని నిర్దేశించుకొని కలెక్టర్ ఆయిన విషయాన్ని ఈసందర్భంగావారుగుర్తుచేశారు. ఈ కార్యక్రమంలో ఉపాద్యాయులు రామసుబ్బారెడ్డి, హబీబ్, కృష్ణవేణి, భారతిదేవి,సోని, రాజేశ్వరి తదితరులు పాల్గొన్నారు.



# ఘనంగా వసంత పంచమి వేడుకలు



**నందలూరు,మేజర్‌న్యూస్ :** చదువులమ్మ సరస్వతి దేవి పుట్టినరోజు వసంత పంచమి వేడుకలను మండలంలోని నాగిరెడ్డిపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సోమవారం ఘనంగా నిర్వహించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు జయలలిత కుమారి పర్యవేక్షణలో తెలుగు ఉపాధ్యాయులుగంగనపల్లి వెంకటరమణ ఈ వేడుకలను నిర్వహించారు. మొదటగా సరస్వతీ దేవి చిత్రపటానికి పూలమాలవేసి ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా గంగనపల్లి వెంకటరమణ మాట్లాడుతూ సకల విద్యలకు అధిదేవత అయిన సరస్వతిని ఆరాధించడం అనాదిగా వస్తున్న సంప్రదాయమని, శ్రీ పంచమి, వసంత పంచమీల విశిష్టత గురించి సోదాహరణంగా వివరించారు. అజ్ఞానమనే అంధకారాన్ని తొలగించి విజ్ఞానం అనే కాంతిని ఇచ్చేది సరస్వతి అని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు ఖాదర్ బాషా, డాక్టర్ మీసరగండ నాగేంద్రప్రసాద్, శిల్పి ఆనందచారి, బోగా వెంకటసుబ్బయ్య, విజయ కుమారి, తులసీ స్వర్ణలత, రమణమ్మ, జ్యోతి ప్రియ, పాలేటి సుబ్బరాయుడు, ఆర్. వి. రమణమ్మ, గౌరీ, గొంటుముక్కుల వెంకటరమణ, తదితరులు పాల్గొన్నారు.

# శ్రీశ్రీశ్రీ పంచముఖ విష్ణు గణపతి ఆలయం ప్రారంభోత్సవ వేడుకల్లో పోతుగుంట



**రాజంపేట, మేజర్‌న్యూస్ :** రాజంపేటలోని ఇసుకపల్లి రహదారులు నందు రాజీవ్ స్వగృహ ఆవరణంలో రాష్ట్రంలో ఎక్కడ లేని విధంగా శ్రీశ్రీశ్రీ పంచముఖ విష్ణు గణపతి ఆలయం నిర్మించడం నేడు విగ్రహ ప్రతిష్ట కార్యక్రమం ఎంతో వైభవంగా ఆలయ కమిటీ సభ్యులు నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులతో కలిసి బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు నంద్యాల జిల్లా ఇన్చార్జి పోతు గుంట రమేష్ నాయుడు పాల్గొని స్వామివారి తీర్థ ప్రసాదాలు స్వీకరించడం జరిగింది. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ పంచముఖ విష్ణు గణపతి ఆలయంనిర్మించడంచాలాసంతోషకరమని,ప్రజలందరూ సుఖసంతోషాలతో భగవంతుని ఆశీస్సులతో ఉండాలని ఆయన ఆకాంక్షించారు.

# ఘనంగా వసంత పంచమి ఉత్సవాలు

**పుల్లంపేట ,మేజర్‌న్యూస్ :** మండల కేంద్రమైన పుల్లంపేటలోని సంస్కృత పాఠశాలలో వసంత పంచమి ఉత్సవాన్ని విద్యార్థులు మరియు ఉపాధ్యాయులుభక్తిశ్రద్ధలతో జరుపుకున్నారు. విద్యార్థులలో భక్తి భావనను పెంపొందించుటకు పుల్లంపేట నివాసి అవ్వారు వెంకట సుబ్బయ్య మితాయిలుపంచిపెట్టారు. ఉపాధ్యాయులువారిదాతృత్వాన్ని కొనియాడారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు మాట్లాడుతూ జ్ఞానానికి ప్రతీక అయిన అమ్మవారువిద్యార్థులందరికీమంచివిద్యాబుద్ధులని కలిగిస్తుందని అన్నారు. ఉపాధ్యాయులుస్రవంతీ,గౌసియా, భాను ప్రకాష్, ఓబులేసు, పాల్గొన్నారు.



# వైయస్సార్ ఉద్యాన కళాశాలలో నేటి నుంచి క్రీడా సాంస్కృతిక పోటీలు

- 9 కళాశాలల నుంచి తరలివచ్చిన 450 మంది విద్యార్థులు



**రైల్వే కోడూరు (రూరల్) మేజర్ న్యూస్ :** రైల్వే కోడూరు మండలంలోని అనంతరాజుపేట లో ఉన్న వైయస్సార్ ఉద్యాన విశ్వవిద్యాలయం లో ఫిబ్రవరి 7న కళాశాల వార్షికోత్సవం సందర్భంగా సోమవారం నుండి కళాశాలలో క్రీడా, సాంస్కృతిక పోటీలను నిర్వహిస్తున్నట్లు అసోసియేట్ డిన్ ,డాక్టర్ పి టి శ్రీనివాస్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ కళాశాలలో క్రీడలను ప్రారంభించేందుకు యూనివర్సిటీ విసి డాక్టర్ గోపాల్ ఏపీ స్పోర్ట్స్ అకాడమీ చైర్మన్ అనిమని రవి నాయుడు, రాజంపేట ఏఎస్పీ మనోజ్ రామనాథ హెగ్డే హాజరై ప్రారంభిస్తారని తెలిపారు. ఈ ప్రారంభానికి యూనివర్సిటీ అధికారులు పిఎస్ఏ సూర్యకుమారి, డాక్టర్ నాయుడు, పీజీ డీన్ కేటి వెంకటరమణ, సి ఓ ఈ ప్రసన్నకుమార్, రిజిస్టర్ శ్రీనివాసులు హాజరవుతారని తెలిపారు. అదే విధంగా ఏడు సంవత్సరాల తర్వాత డాక్టర్ వైయ స్సార్ ఉద్యాన విశ్వవిద్యాలయం పరిధిలో తొమ్మిది ఉద్యాన కళాశాలలుఉన్నాయనిఈకళాశాలలోవెంకట రామన్నగూడెం, అనంతరాజుపేట కళాశాల లో వి ఎస్సి, ఎంఎస్సి,పిహెచ్డిఉద్యానకోర్సులు నిర్వహిస్తున్నారని 3,000 మంది విద్యార్థులు చదువు తున్నారని ఈ కళాశాలల మధ్య కళాశాల అంతర్ కళాశాల క్రీడా సాంస్కృతిక పోటీలను ప్రతి ఏటా నిర్వహిస్తున్నామనిఇప్పటివరకుపది పోటీలు పూర్తయ్యాయని తెలిపారు. ఈక్రీడలుఐదుఅంశాలలో నిర్వహిస్తున్నట్లు ఇందులో క్రీడలు సాంస్కృతిక పోటీలు డాన్సులు, థియేటర్,లిటరరీ,ఫైనాట్తదితరక్రీడలను నిర్వహిస్తున్నామనిఆయనతెలిపారు. డిఎస్ఏ డాక్టర్సూర్య కుమారి,డాక్టర్రూత్,డాక్టర్ సదరున్నీసా తదితరుల తోపాటుకళాశాల శాస్త్రవేత్తలు పాల్గొన్నారు.

# ఫీజు పోరు విజయవంతం చేయండి

వైస్ ఎంపిపి రామిరెడ్డి ధ్వజారెడ్డి



**రైల్వే కోడూరు (రూరల్) మేజర్ న్యూస్ :** ఫిబ్రవరి 5న అన్నమయ్య జిల్లా రాయచోటి నందు ఫీజు పోరు కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని రైల్వే కోడూరు ఉప మండలాధ్యక్షుడు రామిరెడ్డి ధ్వజారెడ్డి అన్నారు. సోమవారం స్థానిక వైసిపి కార్యాలయంలో రామిరెడ్డి ధ్వజారెడ్డి మాట్లాడుతూ రాజంపేట పార్లమెంట్ సభ్యులు పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, మాజీ ఎమ్మెల్యే శ్రీనివాసులు ఆదేశాలు మేరకు ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఇటీవల కాలంలో ప్రభుత్వ మారినప్పటి నుంచి విద్యార్థులతో చెలగాడ మారుతున్న ప్రభుత్వాన్ని కూలదోసే విధంగా ఫీజు పోరు కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ముఖ్యంగా ఎన్నికల ముందు ఉత్తిత్తి హామీలు ఇచ్చి గద్దెనెక్కిన తర్వాత విద్యార్థులతో చెలగాటమాడుతున్నారని ఆయన అన్నారు. ఈ సందర్భంగా ఫీజు పోరు గోడ పత్రాలను విడుదల చేశారు. విద్యార్థులకు హాల్ టికెట్లు ఇవ్వకుండా 3990 కోట్లు రూపాయలను చెల్లించకుండా రాష్ట్రంలోని విద్యార్థులతో పూర్తి స్థాయిలో చెలగాటాలు ఆడటం సబబు కాదని రామిరెడ్డి ధ్వజారెడ్డి పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి రత్నమ్మ నాగేంద్ర, ఉప సర్పంచ్ సిద్దు, బుడిగి శివయ్య, రమణ రమేష్ ఇనమాల మహేష్, రాజేశ్వరమ్మ, కరిముల్లా, ఫరూఖ్, శంకరయ్య, కృష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# పోలేరుమ్మ రజక సేవాసంఘం నూతన కార్యవర్గం ఎన్నిక

- ఎమ్మెల్యే సహకారంతో రజకుల అభివృద్ధికి కృషిచేస్తాం - రజక సంఘాల రాష్ట్ర ఉపాధ్యక్షులు ముసలికుంట నాగయ్య స్పష్టం



**మదనపల్లె టౌన్,మేజర్న్యూస్ :** పోలేరుమ్మ రజక సేవాసంఘం నూతన కమిటీ ఎన్నిక స్థానిక టమోటో మార్కెట్ యార్డ్ నందు ఎంఆర్ఎం మండిలో జరిగింది.సోమవారం రాష్ట్ర రజక సంఘాల ఉపాధ్యక్షులు ముసలికుంట నాగయ్య ఆధ్వర్యంలో జరిగిన ఈ సమావేశంలో సంఘం నూతన గౌరవాధ్యక్షులుగా ముసలకుంట నాగయ్య, అధ్యక్షులుగా జి.రెడ్డెప్ప,ఉపాధ్యక్షులుగా ఎం.ఆంజనేయులు,రామలక్ష్మమ్మ,ప్రధాన కార్యదర్శిగా ఎం.చంద్ర శేఖర్,కార్యదర్శిగా రమణమ్మ, కోశాధికారిగా బి.చంద్రశేఖర్,సభ్యులుగా జి.లక్ష్మీదేవి,బి. శ్రీనివాసులు, జి.శంకర, ఎం. చంద్రమ్మ, ఎం. వీరాంజనేయులును ఎన్నుకోవడం జరిగింది.ఈ సందర్భంగా ముసలికుంట నాగయ్య మాట్లాడుతూ సంఘంలో ఎన్నికైన నూతన కమిటీకి శుభాకాంక్షలు తెలిపారు.అందరు సమన్వయంతో జాతి అభివృద్ధికి సంఘం పురోభివృద్ధికి కృషి చేయాలని పిలుపునిచ్చారు.సంఘాన్ని బలోపేతం చేసుకొంటూ ఇటీవల ఎమ్మెల్యే మంజూరు చేసిన దోభి ఘాట్ స్థలానికి ప్రహరీ గోడ నిర్మాణం చేసుకోవాలని తెలిపారు.అలాగే బోరు మోటారు,నీటి తోట్టెలు ఏర్పాటు చేపిస్తామని ఎమ్మెల్యే హామీ ఇచ్చారన్నారు. ఎమ్మెల్యే షాజహాన్ బాషా రజకులను అభివృద్ధి చేయడానికి సిద్ధంగా ఉన్నారని వారి సహకారంతో సంఘాన్ని మరింత బలోపేతం చేసేందుకు ముందుంటామని ప్రకటించారు.రాష్ట్ర రజక సాధికార కమిటీ సభ్యుడు ముదిమడుగు రామ్మూర్తి మాట్లాడుతూ పోలేరమ్మ రజిక సేవా సంఘం దినదినాభివృద్ధి చెంది సమాజంలో గౌరవప్రదంగా జాతి అభివృద్ధి కోసం సేవలందించాలని ఆకాంక్షిం చారు.సంఘం నూతన అధ్యక్షులు రెడ్డప్ప మాట్లా డుతూ సంఘం ఆవిర్భవించడానికి సహాయ,సహకా రాలు అందించిన పెద్దలు ముసలి కుంట నాగయ్యకు కృతజ్ఞతలు తెలిపారు. గౌరవాధ్యక్షులు సూచించిన మార్గంలో సంఘం బలోపేతానికి కృషి చేస్తామన్నారు.ఈ కార్యక్రమంలో సంఘం సభ్యులు మరియు రజక కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# పంచముఖ వినాయక విగ్రహ ప్రతిష్టలో చమర్తి



**రాజంపేట రూరల్, మేజర్ న్యూస్ :** రాజంపేట మండలం,మదన గోపాలపురం గ్రామ పంచాయతీ ఇసుకపల్లి రాజీవ్ స్వగృహ నందు నందు క్షత్రియ కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్ అద్దేపల్లి ప్రతాప్ రాజు మరియు గ్రామస్తుల ఆహ్వానం మేరకు నూతన పంచముఖ విష్ణు గణపతి వినాయక స్వామి విగ్రహ ప్రతిష్ట కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై తెలుగుదేశం పార్టీ పార్లమెంట్ అధ్యక్షులు చమర్తి జగన్ మోహన్ రాజు ప్రత్యేక పూజలు అభిషేకాలు నిర్వహించారు. ఈ సందర్భంగావేద పండితుల ఆశీర్వచనం అనంతరం స్వామివారి తీర్థప్రసాదాలు ఆయన స్వీకరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రాజంపేట పరిసర ప్రాంతాలలో మంచి అనుభూతినీ ఇచ్చే దేవాలయాన్ని నిర్మించడం చాలా ఆనందంగా ఉందనీ,అందరికీ మంచి జరగాలని ఆయన తెలియజేశారు.ఈకార్యక్రమంలో మాజీ మండల అధ్యక్షులు బాపనయ్య నాయుడు,పోలి చెరువు సంఘం అధ్యక్షులు నాగేశ్వర నాయుడు, పట్టణ



అధ్యక్షులు దగ్గుబాటి సుబ్రహ్మణ్యం నాయుడు, మండల పార్టీ ఉపాధ్యక్షులు సతీష్ రాజు, పార్లమెంట్అధికారప్రతినిధి సింగన పరుశురాం నాయుడు, పార్లమెంట్ సోషల్ మీడియా కో- ఆర్డినేటర్ సూర్యనారాయణ రాజు,డివిఎస్ రాజు ,జీ.వి సుబ్బరాజు,కువైట్ రాజా,జనార్దన్ రాజు,ప్రసాద్, తదితర ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

# భారతీయ విద్యానికేతన్ హై స్కూల్ అబాకస్ ఆణిముత్యాలు



**రాజంపేట, మేజర్న్యూస్ :** ఉమ్మడి కడప జిల్లా యందు జిల్లా స్థాయి అబాకస్పోటీపరీక్షలయందు రాజంపేట మండలం తాళ్ళపాక భారతీయ విద్యానికేతన్ హై స్కూల్ నందు 5వ తరగతి చదువుతున్న వై. ధనుష్ కృష్ణమొదటిబహుమతి సాధించగా, 4వ తరగతి చదువుతున్న కె. యాషిక కన్సోలేషన్బహుమతిసాధించారు. ఈసందర్భంగా భారతీయ విద్యానికేతన్ హై స్కూల్ చైర్మెన్ కొండూరు శరత్ కుమార్ రాజు ,డైరెక్టర్ భారత్ కుమార్రాజువిద్యార్థులనుఅభినందించివారికిబహుమతులు ప్రధానం చేశారు. అలాగేవిద్యార్థులతల్లిదండ్రులువారినితీర్చిదిద్దినస్కూల్ యజ మాన్యానికి ప్రిన్సిపల్ రాము, అధ్యాపక బృంధానికి కృతజ్ఞతలు తెలియజేశారు.

# బోయిన పల్లి శాన్వి సంగ్రామం క్రీడా విజేతలకు ప్రశంసలు



**రాజంపేట, మేజర్న్యూస్:** రాజపేట మండలం శాన్వి ఇంటర్నేషనల్ పాఠశాలలో 2024 -25 సంబంధించిన శాన్వి సంగ్రామం క్రీడా పోటీలల్లో గెలుపొందిన విద్యార్థిని విద్యార్థులను కొత్త బోయినపల్లె జిల్లా పరిషత్ ఉన్నతపాఠశాలప్రధానోపాధ్యాయురాలు భారతి అభినందన కార్యక్రమం ఏర్పాటు చేశారు. సోమవారం జరిగిన ఈ అభినందన కార్యక్రమంలో ఆమె ఫిజికల్ డైరెక్టర్ ఈశ్వర్ ను ఈ పోటీలల్లో బాలికల కోకో పోటీల్లో విన్నర్స్గా,కబడిలోవిన్నర్స్గా,లాంగ్జంప్లోగోపికద్వితీయ స్థానం, తృతీయ స్థానం భవ్య, రన్నింగ్లో ద్వితీయ స్థానం అర్షియా, తృతీయ స్థానంరుబీన,కోకోలోవిన్నర్గానిలిచిన బాలురు ను ఆమె ప్రశంసించారు. ఇంకా ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# ఏఎస్పీతో శాన్వి శాన్వి చైర్మన్ భేటీ



**రాజంపేట, మేజర్న్యూస్:** రాజంపేట ఏ ఎస్ పి మనోజ్ హెగ్డే ను శాన్వి ఇంటర్నేషనల్ ఇంగ్లీష్ మీడియం స్కూల్ చైర్మన్ శరత్ కుమార్రాజుతో సోమవారం భేటీ అయ్యారు. ఈ సందర్భంగా ఏ ఎస్ పి ని కండువా కప్పి ఉచిత రీతిన సత్కరించారు. ఇంకా ఈ కార్యక్రమంలో శాన్వి ఇంటర్నేషనల్ ఇంగ్లీష్ మీడియం స్కూల్ సి ఈ ఓ శంకర్ రాజు కూడా పాల్గొన్నారు.

# ఉచిత ఆధార్ క్యాంపులు నిర్వహించాలి

- సి.ఎస్.సీ జిల్లా మేనేజర్ సతీష్ ఆదేశం



**ములకలచెరువు,మేజర్ న్యూస్ :** అంగన్వాడీ కేంద్రాలలో ఉచిత ఆధార్ క్యాంపులు నిర్వహించాలని సిఎస్సి ఆధార్ ఆపరేటర్లను జిల్లా మేనేజర్ డి.సతీష్ తెలియజేశారు.జిల్లాలో 0- 5 సంవత్సరాలు వయసు కలిగిన పిల్లలు ఆధార్ కార్డును పొందుకోవాలని జిల్లా మేనేజర్సతీష్తెలియపరిచారు. జిల్లాలోని సిఎస్సి ఆధార్ ఆపరేటర్లకు వారంలో రెండురోజులు అంగన్వాడి ప్రభుత్వ ఆసుపత్రులలో ఆధార్ క్యాంపులు నిర్వహించి చిన్నపిల్లలకు ఉచితంగా ఆధార్ కార్డులను తీసి ఇవ్వాలని తెలియజేశారు. జిల్లాలోనిప్రతిమండలంలోఅంగన్వాడీ కేంద్రాలలో, ప్రభుత్వ ఆసుపత్రులలో కామన్ మ్యాన్ సర్వీస్ సెంటరుకు చెందిన ఆపరేటర్లుఅందుబాటులోఉన్నారని జిల్లా మేనేజర్ సతీష్ వెల్లడించారు. ఈ అవకాశాన్ని మండల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

సూర్య www.suryaa.com

మంగళవారం
04 ఫిబ్రవరి 2025

# తల్లిపాలు తాగి రొమ్ము గుద్దే చందాగా తుగుట్లమధు మాటలు విడ్డూరం

**పులివెందుల పట్టణాన్ని సుందరీకరణ చేసిన ఘనత వైయస్ కుటుంబందే - వైయస్ కుటుంబం ద్వారా లబ్ధి పొందిన విషయాలు గుర్తుతెచ్చుకో**

**కోడి పందెంల వద్ద మేజులు రాబట్టుకునే మీరు నీతులు మాట్లాడడం విడ్డూరంగా ఉంది -తూగుట్ల మధు వ్యాఖ్యలపై వైకాపా నాయకులు మండిపాటు**



పులివెందుల, మేజర్‌న్యూస్ : పులివెందుల పట్టణాన్ని సుందరీకరణ చేసిన ఘనత వైయస్ కుటుంబీకులదే అని సంక్రాంతి పండగ కోడి పందేల వద్ద చూడడానికి వచ్చిన వారితో మేజులు రాబట్టుకునే మీరు నీతులు మాట్లాడడం విడ్డూరంగా ఉంది అని మున్సిపల్ వైస్ చైర్మన్ ఆఫీస్, కౌన్సిలర్ కిషోర్, కో ఆప్షన్ నెంబర్ దాసరి చంద్రమౌళి, జిల్లా ఆర్గనైజింగ్ సెక్రటరీ కోళ్ల భాస్కర్ లు అన్నారు. సోమవారం జగన్ క్యాంప్ కార్యాలయంలో విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ తూగుట్ల మధుసూదన్ రెడ్డి వైయస్ కుటుంబంతో ఉండి వైయస్ కుటుంబం ద్వారా లబ్ధి పొంది గుర్తింపు తెచ్చుకున్నారని అది మరచి మళ్లీ వైయస్ కుటుంబం గురించి మాట్లాడడం తల్లి పాలు తాగి రొమ్ము గుద్దినట్లు ఉందని మండిపడ్డారు. నిజంగా అనాదికాలం నుంచే వైయస్ కుటుంబ సభ్యులు సర్పంచ్‌లుగా ఉన్నప్పటి నుంచి త్రాగునీటికి ప్రజలు ఇబ్బందులు పడకూడదని తమ సొంత నిధులతో బోర్లు వేయించడం, నీటి ట్యాంకర్లతో నీళు తోలించిన ఘనత వైఎస్ కుటుంబందే అన్నారు. ఈ రోజు పులివెందుల పట్టణానికి ప్రధాన నీటి వనరుగా ఉన్న నక్కలపల్లి సమ్మర్ స్టోరేజ్ ట్యాంక్ నిర్మాణం వరకు వైయస్ కుటుంబ సభ్యుల ఆధ్వర్యంలో ఏర్పాటు చేయడం జరిగింది అని అది మీకు గుర్తు రాలేదా ప్రశ్నించారు.పులివెందుల పట్టణాన్ని తమ సొంత ఇంటిలా భావించి పులివెందుల పట్టణ సుందరీకరణలో గానీ అభివృద్ధి లో గానీ కోట్ల రూపాయల నిధులు వెచ్చించిన ఘనత వైయస్ కుటుంబానిదే అని వారన్నారు. మటక, జూదంపై ఉక్కు పాదం మోపిన ఘనత మా ప్రభుత్వందే అన్నారు. ప్రభుత్వం మారిన మరుసటి రోజే పులివెందుల అభివృద్ధిని అర్ధాంతరంగా ఆపేసి పాడాను నిర్వీర్యం చేసిన చంద్రబాబు హయాంలో పులివెందుల అభివృద్ధి చెందింది అనడం తూగుట్ల మధు అవివేకానికి నిదర్శనమని వారన్నారు. కూటమి ప్రభుత్వం ఏర్పడిన తరువాత పులివెందుల కు ఇంత వరకు ఒక్క రూపాయి నిధులు కూడా మంజూరు చేయించకుండా, మున్సిపాలిటీ సాధారణ నిధులు, 15వ ఆర్థిక సంఘం నిధుల ద్వారా మున్సిపాలిటీ సొంతంగా చేసే అభివృద్ధి పనులను కూటమి నాయకులు చేయించినట్లు ప్రచారం చేసుకోవడం హాస్యాస్పదంగా ఉందన్నారు.వైయస్ కుటుంబం ఎవ్వరి మీద కక్ష పూరిత చర్యలకు పాల్పడలేదని, నీ స్వంత అనియంత్రణ చర్యల వలన పోలీస్ వారు నీ పై కేసు పెడితే, వైన్ షాప్ తీసేయమని చెప్పడం వలన కేసు నమోదు చేశారు అని చెప్పడం, విడ్డూరంగా ఉందన్నారు. వాస్తవానికి అక్కడ ఉన్న వైన్ షాప్ ఎవ్వరి వలన తొలగించడం జరిగింది అనే వాస్తవం. ఆ షాప్ ఓనర్‌ను అడిగి తెలుసుకోవాలని, వైయస్ మనోహర్ రెడ్డి దగ్గర నుంచి ఎంపీ వైఎస్‌అవినాష్ రెడ్డి వరకు అధికారులకు పదే పదే ఫోన్ చేసి పట్టు పట్టి మరి వైన్ షాప్ తీసివేయడం జరిగిందన్నారు. గతంలో ఒక చిన్న కేసు విషయంలో అప్పటి ఇన్స్పెక్టర్ దగ్గర కూర్చొని దాదాపు 350 మంది మా పార్టీ నాయకుల పై అక్రమ కేసులు బనాయించిన నువ్వు ఈ రోజు అక్రమ కేసుల గురించి మాట్లాడటం సిగ్గుచేటు అని వారన్నారు. అప్పట్లో క్రిస్టియన్ లైన్‌లో ఉన్న ఒక వ్యక్తి కుటుంబం పైన దాడి చేస్తే అప్పటి డిఎస్‌పీ మీ పైన ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు కట్టాలన్నప్పుడు మీ చిన్నాన జయరామిరెడ్డి వైయస్ భాస్కర్ రెడ్డి తో గంగిరెడ్డి తో మాట్లాడించి కేసు వాపసు చేయించిన మాట వాస్తవం కాదా అని వారు గుర్తు చేశారు. మొన్నటికి మొన్న నువ్వు నీ అన్న కోడి పందేలు ఆడించి కుర్చీ 500 , 1000 రూపాయలు తీసుకోవడం వాస్తవం కాదా వీటన్నింటికీ ప్రజలే సాక్ష్యం అన్నారు.నిజంగా అక్రమాలకు అరాచకాల కు , జూదానికి మారు పేరు గా నిలిచిన కూటమి ప్రభుత్వం అని, ఈ జూదాల వలన హత్యలు దొంగతనాలు విచ్చలవిడిగా పెరిగి పోయాయి అని సాక్షతు కూటమి ప్రభుత్వం లో ఉండే వాళ్లే ఒకరి మీద ఒకరు ఫిర్యాదులు చేసుకుంటున్నది నీకు కనిపించలేదా అని వారు ప్రశ్నించారు. పట్టణం లో ఇప్పటికే మీరు చేస్తున్న నిర్వాకాల వల్ల ప్రజలు అసంతృప్తితో రగిలి పోతున్నారని త్వరలో ప్రజల ద్వారానే తగిన మూల్యం చెల్లించుకోక తప్పదని వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో వైకాపా నాయకులు కృష్ణమూర్తి తదితరులు పాల్గొన్నారు.

# 2 వేలు రూపాయలు ఇవ్వలేదని తోపుడు బండి వ్యాపారి పై దాడి

**అక్కడికక్కడే మృతి చెందిన వ్యాపారి**



పులివెందుల, మేజర్‌న్యూస్: బాకీ ఉన్న రెండు వేల రూపాయలు డబ్బు ఇవ్వలేదని మోహన్ అనే వ్యాపారిపై ఇద్దరు వ్యక్తులు దాడి చేయడంతో అక్కడికక్కడే మృతి చెందాడు స్థానికుల కథనం మేరకు పులివెందుల పట్టణానికి చెందిన మోహన్ అనే వ్యక్తి తోపుడు బండి మీద అరటి పండ్లు వ్యాపారం చేసు కుంటూ జీవనం సాగించేవారు అయితే ఒక కోల్డ్ స్టోరేజ్ వ్యక్తి వద్ద అరటి పండ్లు కొనుగోలు చేసి రెండు వేల రూపాయలు బాకీ ఉండడంతో, బాకీ చెల్లిం చలేదని కోల్డ్ స్టోరేజ్ యజమాని, మరొక వ్యక్తితో కలిసి మోహన్ పై పిడుగు ద్దులు గుద్ది దాడి చేశారు. దీంతో మోహన్ అక్కడికక్కడే కుప్పకూలిపోయాడు. ఇది గమనించిన స్థానికులు హుటాహుటిన మోహన్‌ను ఒక ప్రైవేటు ఆసుపత్రికి తరలించారు. మోహన్‌ను పరీక్షించిన వైద్యులు మృతి చెందినట్లు నిర్ధారించారు. మోహన్ భార్య విడిపోవడంతో మతిస్థిమితం లేని కుమారునితో జీవనం సాగిస్తున్నాడు.

# ఫీజు పోరు పోస్టర్లు విడుదల



పులివెందుల, మేజర్‌న్యూస్ : పులివెందులలోని జగన్ క్యాంప్ కార్యాలయంలో ఫీజు పోరు పోస్టర్లను పులివెందుల నియోజకవర్గం వైకాపా నాయకులు ఆధ్వర్యంలో విడుదల చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఫిబ్రవరి 5వ తేదీన జరగనున్న ఫీజు పోరు కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని వైసిపి నాయకులకు, కార్యకర్తలకు పిలుపునిస్తూ,3 900 కోట్ల బకాయిలు చెల్లించకుండా చంద్రబాబు వేధిస్తున్నారని,2014-19 లో కూడా చంద్రబాబు ఇలాగే బకాయిలు పెడితే వైయస్ జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం వచ్చాక రిలీజ్ చేశారని, చంద్రబాబు వ్యవహార శైలి ఎప్పుడు ఇలాగే ఉంటుందని, గడిచిన ఎనిమిది నెలలోనే తీవ్ర వ్యతిరేకత వచ్చిందని చంద్రబాబు 420 అంటూ విమర్శలు వస్తున్నాయని, వెంటనే ఫీజు రియంబర్స్మెంట్ నిధులు ఇవ్వకపోతే పోరాటం తీవ్ర రూపం చేస్తామని హెచ్చరించారు ఈ కార్యక్రమంలో పులివెందుల మున్సిపల్ చైర్మన్ వరప్రసాద్, మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ చిన్నప్ప, పులివెందుల పట్టణ వైకాపా కన్వీనర్ హాల్ గంగాధర్ రెడ్డి, మున్సిపల్ వైస్ చైర్మన్ హఫీజ్, కౌన్సిలర్ పార్నపల్లి కిషోర్, కో ఆప్షన్ చంద్రమౌళి, వేముల వైకాపా నాయకులు సాంబశివరెడ్డి, మరక శివ కృష్ణారెడ్డి, సురేష, సింహాద్రిపురం మండల వైకాపా నాయకుడు శ్రీకాంత్ రెడ్డి, వైకాపా నాయకులు ఓ రసూల్, పద్మనాభ రెడ్డి, వీరారెడ్డి, అంబకవల్లి బాబు రెడ్డి, కోళ్ల భాస్కర్, చంద్రమౌళి, బ్యాటరీ ప్రసాద్, జస్వంత్, రెడ్డి కమ్యూనిటీ సురేంద్ర, ఇతర వైకాపా నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# జెస్సికి రూ.5వేలు ఆర్థిక సహాయం చేసిన బిబిఎన్ రెడ్డి



బ్రహ్మంగారిమఠం, మేజర్‌న్యూస్ బ్రహ్మంగారి మఠంకు చెందిన ఒక పేద ఇంటి అమ్మాయి చిత్రాల జెస్సి మన ప్రభుత్వ బాలికల పాఠశాలలో 9వ తరగతి చదువుతూ జంప్ రోప్ పోటీలలో మొదట రాష్ట్రస్థాయిలో తర్వాత జాతీయస్థాయిలో గోల్డ్ మెడల్స్ సాధించింది.ఆ తరువాత ఇండో నేపాల్ జంప్ రోప్ ఛాంపియన్ షిప్ 2025 పోటీలలో ఎంపికై బంగారు పతకం సాధించడమైనది. ఇప్పుడు అంతర్జాతీయ స్థాయిలో జపాన్‌లో జరగబోవు పోటీలలో పాల్గొనవలసి ఉంది. అందులో భాగంగా ఎస్సార్ యువసేన ఆధ్వర్యంలో కీర్తి శేషులు బోగిరెడ్డి బ్రహ్మానందరెడ్డి జ్ఞాపకార్థం బిబిఎన్ రెడ్డి డీలక్స్ లాడ్జి అధినేత భోగిరెడ్డి ఓబులరెడ్డి రూ. 5వేలు చిరు సహాయాన్ని అందించారు. తెలుగు ఉపాధ్యాయులు లెక్కల కొండారెడ్డి ప్రభాకర్ చేతుల మీదుగా ఈ చిరు సహాయాన్ని అందించారు. ఆయన మాట్లాడుతూ.. ప్రముఖ పుణ్యక్షేత్రమైన బ్రహ్మంగారిమఠంలో విద్యలో క్రీడల్లో ముందున్నారని దానికి జెస్సి నిదర్శనం అని వారన్నారు.నేటి విద్యార్థులు విద్యా, క్రీడల్లో ముందుండి ఉపాధ్యాయులకు వారి కుటుంబానికి మంచి పేరు గుర్తింపులు తీసుకురావాలని వారన్నారు. ఈ కార్యక్రమంలో, ఉపాధ్యాయుని ఉపాధ్యాయురాలులు పాల్గొన్నారు.

# శ్రీ సరస్వతి శిశు మందిర్ నందు ఘనంగా సామూహిక అక్షర భాష కార్యక్రమం





బద్వేల్ టౌన్, మేజర్‌న్యూస్ బద్వేల్ పట్టణంలోని పోరుమామిళ్ల రోడ్డు నందు గల శ్రీ సరస్వతి శిశు మందిరం నందు సోమవారం సామూహిక అక్షర వస కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు గత 15 సంవత్సరముల నుండి ఆనవాయితీగా వసంత పంచమి సందర్భంగా శ్రీ సరస్వతీ మాత పుట్టిన రోజు కార్యక్రమాలు కమిటీ సభ్యుల ఆధ్వర్యములో నిర్వహిస్తారు. ఇందులో భాగంగా బాసర నుండి పవిత్రమైన కుంకుమతో, బ్రాహ్మణోత్తములచే వేద మంత్రం పఠిస్తూ ఉదయం 10:00 గంటల నుండి సామూహిక అక్షరాభ్యాస కార్యక్రమం వైభవంగా జరిగింది. ఈ కార్యక్రమానికి పట్టణంలోని అమ్మవారిశాల అబ్బరాతి వీధి, పప్పుల వీధి రాజు గారి వీధి పాత పోస్ట్ ఆఫీస్ వీధి బ్రాహ్మణ వీధి, కోట వీధి, మిద్దెలపాలెం వీధుల నుండి తల్లితండ్రులు 3 సం. నుండి 5 సం. వయస్సు గల పిల్లలతో దాదాపు 100 మందికి పైగా అక్షరాభ్యాసం చేయించుకున్నారు. అనంతరం వారికి బాసర సరస్వతి అమ్మవారి కుంకుమతో పాటు ప్రసాద వితరణ చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి శ్రీ సరస్వతి శిశు మందిరం కార్యవర్గ సభ్యులు, ఆర్ఎస్ఎస్, విశ్వహిందూ పరిషత్ కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. అందులో ఆర్ఎస్ఎస్ బద్వేల్ ఖండ సంఘచాలక్ రామకోటి రాజు, సరస్వతి శిశు మందిరం గౌరవాధ్యక్షులు కొండపల్లి వెంకట సుభాష్ కుమార్, కమిటీ ప్రధాన కార్యదర్శి పెద్ది సుధాకర్ దంపతులు, సీనియర్ కమిటీ సభ్యులు, బోలా నారాయణ, పల్లంశెట్టి శ్రీనివాసులు, అంబవరం వెంకటేశ్వర్ రెడ్డి, తులసి వెంకట శివానంద, శిశుమందిర్ ప్రధానోపాధ్యాయులు శ్రీనివాసులు, హైమావతి సుజినీ మతాజీలు పాల్గొన్నారు.

# ఎస్పీని మర్యాదపూర్వకంగా కలిసిన ఎస్ఎంఎస్ కంపెనీ సివిఓ ఖలీల్ సౌదాగర్



వేముల మేజర్‌న్యూస్: కడప జిల్లా కేంద్రంలోని స్థానిక కడప ఎస్పీ కార్యాలయం వద్ద సోమ వారం ఉదయం కడప జిల్లా ఎస్పీ ఈజి అశోక్ కుమార్‌ను మాజీ ఏఎస్పీ ఎస్ఎంఎస్ కంపెనీ సివిఓ ఖలీల్ సౌదాగర్ మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఎస్పీ ఈ.జి అశోక్ కుమార్‌ను మాజీ ఏఎస్పీ ఎస్ఎంఎస్ కంపెనీ సివిఓ ఖలీల్ సౌదాగర్ మొదటగా దుశ్శాలువ తో సన్మానించి పుష్పగుచ్ఛం అందజేశారు.పలు విషయాలు వారు చర్చించారు.

# బిసి హక్కుల కోసం సమిష్టిగా పోరాటం

**బీసీ సంక్షేమ సంఘం**



యర్రగుంట్ల, మేజర్‌న్యూస్ : బీసీల హక్కుల కోసం బీసీ సంక్షేమ సంఘం ఎంతో కృషి చేస్తుందని యర్రగుంట్ల బీసీ సంక్షేమ సంఘం నాయకులు ఎన్. రాధాకృష్ణ, జంగం భాస్కర్, బెస్త లక్ష్మీనారాయణలు అన్నారు. మండల పరిధి లోని చిలమకూరు గ్రామంలో ఓ ప్రైవేటు పాఠశాలలో వల్లెపు సురేష్ అధ్యక్ష తన బీసీ సంక్షేమ సంఘం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతు బీసీ ఉద్యమ నాయకులు మహాత్మ జ్యోతిరావు పూలే సావిత్రి బాయి పూలేలు బీసీల ఆత్మగౌరవ పోరాట యోధులే వీరు చేసిన ఉద్యమం ద్వారా చాలావరకు బీసీ వర్గాల్లో ప్రజల్లో చైతన్యం కలిగిందని గుర్తు చేశారు. బీసీ సోదరులు ప్రశ్నించడం నేర్చుకోవాలని ప్రణాళికలను రూపొందించుకొని ఆచరణలో పెట్టాలని అన్నారు. మహనీయులు ఆశయాలను ముందుకు తీసుకువెళ్లాలని వారు నడిచిన బాటలో నడవాలని తెలిపారు. ప్రతి ఒక్కరూ స్వార్థంతో కాకుండా బీసీ ప్రజా సమాజం కోసం పోరాడాలని కోరారు.నేటి ప్రభుత్వం ఎన్నికల ముందు బిసిలకు ఇచ్చిన బిసి రక్షణ చట్టం 50 సంవత్స రాలు నిండిన వారికి పెన్షన్ బిసి కార్పొరేషన్ ద్వారా రూ.5 లక్షలు తగ్గకుండా వ్యక్తి గత సబ్సిడీ రుణాలు ఇవ్వాలని వారు డిమాండ్ చేశారు. బిసి కార్పొరేషన్ రుణాలు కొంతమంది పలుకుబడి ఉన్న వ్యక్తులకే అందుతున్నాయని తూతూ మంత్రంగా ఇంటర్వ్యూలు నిర్వహించి చివరకు అధికారులు తమ అనుకున్న వారికే రుణాలు ఇస్తున్నారని వారు విమర్శించారు. ఆలా కాకుండా లాటరీ పద్ధతి ద్వారా లబ్ధిదారుల ఎంపిక చేసి వారికి రుణాలు ఇవ్వాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో గొర్ల వెంకట రమణ, వల్లెపు మహేష్, ఎ. రామ సుబ్బయ్య, ఎస్. గుణశంకర్, పి. రాజశేఖర్, కె శ్రీనివాసులు, డి.నగేష్, ఈ.రవి, ముదిరాజ్ హరిలతోపాటు తదితరులు పాల్గొన్నారు .

# అక్రమ మైనింగ్‌ను అరికట్టాలి

**భాజపా జిల్లా ప్రధాన కార్యదర్శి గాలి హరిప్రసాద్**



వేంపల్లె మేజర్‌న్యూస్ : వేంపల్లి తోపాటు చుట్టుపక్కల గ్రామాల లో జరుగుతున్న అక్రమ ముగ్గు రాయి మైనింగ్‌ను అరికట్టాలని భాజపా జిల్లా ప్రధాన కార్యదర్శి గాలి హరిప్రసాద్ అన్నారు ఈ సందర్భంగా వేంపల్లిలో ఏర్పాటుచేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ గత ప్రభుత్వం మాదిరి గానే ఈ ప్రభుత్వంలో కూడా సహజ సంపద అయినటివంటి ముగ్గురాయిని ఎలాంటి అనుమతులు లేకుండా తవ్వకాలు జరుపుతున్నారని వాటిని అరిక ట్టాలన్నారు రాష్ట్రంలో ఎర్రచందనం స్మగ్లింగ్ కంటే ఎక్కువగా మైనింగ్ మాఫి యా రెచ్చిపోయి తవ్వకాలు జరుగుతున్నారని అని అన్నారు కోట్ల రూపాయ లు ముగ్గురాయిని (తెల్ల బంగారం) కొల్ల కొడుతూ రాజకీయాలు చేస్తున్నార న్నారు. ఎటువంటి ప్రభుత్వ అనుమతులు లేకున్నా మైనింగ్ కార్యకలాపాలను నిర్వహిస్తున్నారని అన్నారు. ప్రజా సమస్యలను పరిష్కరించడం కోసం కాకుం డా తమ స్వలాభం కోసం రాజకీయాలు చేస్తున్నారని చెప్పారు. ఈ మధ్య కా లంలో వేముల మండలంలో ఒకరిని హత్య చేసేందుకు మైనింగ్ తవ్వకాల కు ఉపయోగించే జిలెటిన్ స్టిక్స్ వాడారంటే ఎంత మేరకు మైనింగ్ జరుగు తుందో అర్థమవుతుందన్నారు. కూటమి ప్రభుత్వంలోని కొంతమంది నాయ కులు ప్రభుత్వానికి చెడ్డ పేరు తెస్తూ ఉన్న అధికారులు స్పందించకపోవడం దారుణమన్నారు ప్రజా సంపదను ప్రభుత్వ అనుమతులు లేకుండా దోచుకుం టున్న మైనింగ్ మాఫియా పై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కోరారు. స్థానిక తాసిల్దార్ స్పందించి అక్రమ మైనింగ్‌ను ఆపని పక్షంలో ప్రజల అం దరితో ఎమ్మార్వో కార్యాలయాన్ని ముట్టడిస్తామని ఆయన అన్నారు. ఈ కార్య క్రమంలో బీజేపీ నేషనల్ కౌన్సిల్ సభ్యులు కె రామచంద్రా రెడ్డి, మండలశాఖ అధ్యక్షులు ఈశ్వర్ రెడ్డి, యువమోర్చా రాష్ట్రకార్యవర్గ సభ్యులు సునీల్ కుమా ర్, జిల్లా ఉపాధ్యక్షుడు దశరధ, చరణ్, సురేష్, శేఖర్‌లు పాల్గొన్నారు.

# అబాకస్ పరీక్షలో రాష్ట్రస్థాయికి శ్రీ వివేకానంద విద్యార్థి ఎంపిక



సింహాద్రిపురం, మేజర్‌న్యూస్ : విశ్వం ఎడ్యూ టెక్ ఆధ్వర్యంలో 02-02- 2025 ఆదివారం రోజున కడప లో నిర్వహించిన జిల్లా స్థాయి అబాకస్ పోటీపరీక్షలో సింహాద్రిపురం లోని శ్రీ వివేకానంద హై స్కూల్‌లో చదువుతున్న 4వ తరగతి విద్యార్థి ఏ జితేంద్ర రాయల్ లెవెల్ -3 విభాగంలో జిల్లా ప్రథమ స్థానంలో నిలిచి, రాష్ట్రస్థాయికి ఎంపిక య్యాడు. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ కె .ఖాదర్ వలి, డైరెక్టర్ కె. జాఫర్, ఉపాధ్యాయ బృందం విద్యార్థిని అభినందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల అధ్యాపక సిబ్బంది విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# ఆలయ నిర్మాణానికి భూమి పూజ చేసిన సర్పంచ్ గోపిరెడ్డి పెద్దిరెడ్డి



ఖాజీపేట, మేజర్‌న్యూస్: ఖాజీపేట మండల పరిధిలోని ఆంజనే య కొట్టాలు పంచాయితీకి చెందిన కొత్త పుల్లూరు గ్రామంలో 10 లక్షల రూ పాయల అంచనా వ్యయంతో నిర్మించదలచిన సీతారామాంజనేయ స్వామి ఆలయ నిర్మాణానికి సోమవారం ఆంజనేయ కొట్టాలు సర్పంచ్ గోపిరెడ్డి పెద్ది రెడ్డి దంపతులు, భాస్కర్ రెడ్డి దంపతులు భూమి పూజ నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచ్ గోపిరెడ్డి పెద్దిరెడ్డి మాట్లాడుతూ సీతారామాంజనేయ స్వామి గుడి నిర్మాణానికి భూమి పూజ తన చేతుల మీదుగా జరగడం తన అదృష్టంగా భావిస్తున్నానని గుడి నిర్మాణంలో తన వంతు సహాయ సహకా రాలు అందజేస్తానని త్వరితగతిన గుడి నిర్మాణం పూర్తి చేసి విగ్రహ ప్రతిష్ట గావించి నిత్య పూజాదికాలు నిర్వహించేలా చూస్తామని తెలిపారు. కార్యక్ర మంలో కొత్త పుల్లూరు గ్రామ ప్రజలు భక్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# ఘనంగా శ్రీనివాస ఇంగ్లీష్ మీడియం స్కూల్లో సరస్వతి దేవి జయంతి ఉత్సవాలు



వేంపల్లె మేజర్ న్యూస్ : వేంపల్లి స్థానిక శ్రీనివాస ఇంగ్లీష్ మీడి యం హై స్కూల్ లో ఈరోజు వసంత పంచమి సందర్భంగా సరస్వతీ మాత జయంతిని పురస్కరించుకొని కనువిందుగా, శ్రవణానందకరంగా జరుపు కోవడం జరిగింది. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ పి కేశవులు మాట్లాడుతూ చక్కని చదువు అబ్బాలంటే సరస్వతీ మాత, ఈశ్వరుని అనుగ్ర హం తప్పనిసరి.అని అలాగే విద్యార్థిని,విద్యార్థులకు మంచి భవిష్యత్తు ఉం డాలంటే చక్కగా విద్యాభ్యాసం చేయాలన్నారు. సమాజంలో స్ఫూర్తిదా యకంగా నిలవాలని అన్నారు. తల్లిదండ్రుల కలలను సాకారం చేయాలని దిశా నిర్దేశం చేశారు. ఉపాధ్యాయిని శ్రీలత చక్కటి శ్లోకాలను చక్కగా విని పించారు. విద్యార్థిని,విద్యార్థులు సరస్వతి దేవి శ్లోకాలను వినసంపుగా ఆల పించారు. పాఠశాల చైర్మన్ పి లక్ష్మీకాంతమ్మ, ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు గిరిజ, మెహతాబ్,ప్రసన్నలక్ష్మి, భవాని, వెంకటలక్ష్మి,లక్ష్మీ రాజేశ్వరి,విజయ, జబివుల్లా, శ్రీకాంత్, బాబు,అంజి,శ్రీకాంత్ రెడ్డి విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొన్నారు

# సిమెంటు లారీ బోల్తా డ్రైవర్ మృతి



కాశినాయన, మేజర్ న్యూస్: కాశినాయన మండలం రామచంద్రపురం సమీపంలో లారీ బోల్తా వ్యక్తి మృతి,, మృతి చెందిన వ్యక్తి లారీ డ్రైవర్ రాజుగా గుర్తింపు ప్రకాశం జిల్లా మార్కాపురం నుండి సిమెంట్ లోడుతో ప్రొద్దుటూరు వెళుతుండగా, ఘటన జరిగింది.

# దాడి కేసులో ముగ్గురు అరెస్ట్

**వివరాలు వెల్లడించిన డిఎస్పి మురళి నాయక్**



పులివెందుల క్రైమ్ మేజర్ న్యూస్ : గత నెల 29వ తేదీన తొండూరు పెట్రోల్ బంక్ వద్ద దస్తగిరి రెడ్డి పై దాడి కేసులో ముగ్గురు ముద్దాయిలను అరెస్టు చేసినట్లు డి.ఎస్.పి మురళి నాయక్ తెలిపారు. సోమవారం అర్బన్ పోలీస్ స్టేషన్ లో డి. ఎస్. పి మురళి వివరాలను వెల్లడించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత రెండు సంవత్సరాల క్రితం చీనీ చెట్లకు కరువు పని బిల్లులు చేయించే విషయమై భాస్కర్ రెడ్డి అడ్డుపడుతున్నాడని, దస్తగిరి రెడ్డి వర్గీయులు భాస్కర్ రెడ్డి పై దాడి చేయడం జరిగిందన్నారు. అప్పట్లో దాడికి సంబంధించి తొండూరు పోలీస్ స్టేషన్ లో కేసు కూడా నమోదు అయిందన్నారు. ఇది మనసులో పెట్టుకొని దస్తగిరి రెడ్డిని ఎలాగైనా అంతం అందించాలని బాల ఓబుల్ రెడ్డి,భాస్కర్ రెడ్డి లు పథకం పన్నారన్నారు గత నెల 29న సొంత పని నిమిత్తం పులివెందులకు వచ్చి పని చేసుకుని తిరిగి గ్రామానికి వెళుతున్న సమయంలో పులివెందుల జేఎన్టీయూ సమీపంలో ఇనగనూరు గ్రామానికి చెందిన మొరంరెడ్డి సమరసింహా రెడ్డి, మొరంరెడ్డి హరి కిషోర్ రెడ్డి , మొరంరెడ్డి బాల ఓబుల్ రెడ్డి, భాస్కర్ రెడ్డిలు కాపుకాసి దస్తగిరి రెడ్డి పై దాడి పాల్పడ్డారన్నారు దస్తగిరి రెడ్డి ప్రాణ భయంతో వారి నుంచి తప్పించుకొని తన ద్విచక్ర వాహనంలో తొండూరు వైపు వెళ్తుండగా ముద్దాయిలు దస్తగిరి రెడ్డి ని వెంటాడి తొండూరు పెట్రోల్ బంక్ సమీపంలో ఇనుప రాడ్లతో దాడి చేయడంతో తీవ్ర గాయాలయ్యాయి అన్నారు. దస్తగిరి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టడం జరిగిందన్నారు. సోమవారం పులివెందుల రూరల్ సీఐ రమణ ఆధ్వర్యంలో సింహాద్రిపురం ఎస్సై తులసి నాగ ప్రసాద్ , తొండూరు ఎస్సై చిన్న ఓబన్న లు తొండూరు మండలం సైదాపురం క్రాస్ లో ఉన్న ముగ్గురు ముద్దాయిల ను గుర్తించి అరెస్టు చేయడం జరిగిందన్నారు. అరెస్ట్ చేసిన నిందితులను మెజిస్ట్రేట్ కోర్టు ఎదుట హాజరు పరుస్తున్నట్లు ఆయన తెలిపారు.ఈ కేసులో మరో ముద్దాయి అయిన భాస్కర్ రెడ్డి ప్రస్తుతం పరారీలో ఉన్నాడని తొందర్లోనే అతడిని అరెస్టు చేస్తామని ఆయన తెలిపారు. అలాగే దస్తగిరి రెడ్డి దాడి అనంతరం బాల ఓబుల్ రెడ్డి తోటలో ఉన్న చీని చెట్లను దస్తగిరి రెడ్డి వర్గీయులు నరికి వేశారని ఫిర్యాదు చేశారని, దీనిపై విచారణ చేపట్టి నిందితులను అరెస్టు చేస్తామని ఆయన తెలిపారు. పులివెందుల సబ్ డివిజన్ పరిధిలో ఫ్యాక్షన్ గ్రామాలపై గట్టి నిగా ఉంచామని, ఎలాంటి ఫ్యాక్షన్ హత్యలు జరిగిన ఉపేక్షించే ప్రసక్తి లేదని హెచ్చరించారు.

## ప్రకటన

కడప జిల్లా కమలాపురం మండలం కొండాయపల్లిలో వెలసిన శ్రీ సీతారామ లక్ష్మణ హనుమంత స్వామి దేవాలయం దేవాదాయ చట్టం **30/87** ప్రకారం రిజిస్ట్రేషన్ మరియు పబ్లికేషన్ చేయుటకు ఏమైనా అభ్యంతరాలు ఉన్న ఎడల ఈ ప్రకటన వెలుబడిన **7** రోజుల లోపల కడప జిల్లా దేవాదాయ అధికారికి లిఖితపూర్వకముగా తెలియజేయగలరని దేవాదాయ ఇన్స్పెక్టర్ సి. శివయ్య ఒక ప్రకటనలో తెలియజేసినారు.

# రాణితోపు ఫుడ్ కోర్టును అభివృద్ధిలోకి తెస్తాం

**డీఎఫ్ఓ వినీత్ కుమార్**

**గదులకు అద్దె తగ్గించాలి : వేలూరు శ్రీనివాస్ రెడ్డి**



పులివెందుల, మేజర్‌న్యూస్: పులివెందుల పట్టణంలోని రాణి తోపులో గత ప్రభుత్వంలో అభివృద్ధి పనుల్లో భాగంగా సుమారు లక్షల వ్యయంతో 15 గదులను నిర్మించారు. ఆ గదులు కు సంబంధించి అధికారులు అద్దెలు 3000 రూపాయలు పెట్టారు. వ్యాపారాలు జరగక అద్దెలు కట్టలేక గదులలో ఉన్నవారు చాలామంది ఖాళీ చేసి వెళ్లిపోయారు. ఇప్పుడు ఆ గదులకు సంబంధించి అద్దెలు వేయి రూపాయలు చేసి చేస్తే అన్ని గదులు పూర్తవుతాయని కాంగ్రెస్ పార్టీ నాయకుడు శ్రీనివాస్ రెడ్డి ఆయనను కోరారు. ఇందుకు వెంటనే ఆయన స్పందించి రూముల గదులకు సంబంధించి అద్దెలు తగ్గిస్తానని దీనికి సంబంధించిన మెయింటెనెన్స్ కూడా గదులు అద్దెకు తీసుకునే వారే చూసుకోవాలన్నారు. ఈ ఫారెస్ట్‌కు సంబంధించి అసిస్టెంట్ బీట్ ఆఫీసర్ రెండు సంవత్సరాలు ఇంత వరకు ఆ పోస్టులో ఎవరు రాలేదని ఆ పోస్ట్ భర్తీ చేయాలని ఆయనకు తెలిపారు. తొందర్లోనే అసిస్టెంట్ బీట్ ఆఫీసర్‌ను వేస్తామని తెలిపారు.

# కేంద్ర బడ్జెట్లో చేనేతలకు అన్యాయం - చేనేత వస్త్రాలపై జిఎస్టిని ఎత్తివేయాలి

**ఆంధ్రప్రదేశ్ చేనేత కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు లక్ష్మీనారాయణ**

జమ్మలమడుగు, మేజర్‌న్యూస్: పార్లమెంట్లో ప్రవేశపెట్టిన కేంద్ర బడ్జెట్లో చేనేతలకు కేవలం రూ.200 కోట్లు కేటాయించి చేనేతలకు తీరని అన్యాయం చేశారని ఆంధ్రప్రదేశ్ చేనేత కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు లక్ష్మీ నారాయణ తెలిపారు. సోమవారం స్థానిక ఎన్జీవో కార్యాలయం నందు విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా లక్ష్మి నారాయణ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెడుతున్న ప్రతిఏటా బడ్జెట్లో చేనేత రంగానికి తీరని అన్యాయం చేస్తుందన్నారు. దేశంలో వ్యవసాయం తర్వాత అతిపెద్ద పరిశ్రమ అయినటువంటి చేనేత పరిశ్రమకు తగిన గుర్తింపు ఇవ్వకుండా కేంద్రం మొండి వైఖరి నిర్వహిస్తుందన్నారు. ఎన్నికలకు ముందు సంవత్సరానికి 5000 కోట్ల రూపాయలు బడ్జెట్ కేటాయిస్తావని హామీ ఇచ్చి ఇప్పుడు మాత్రం ఈ బడ్జెట్లో కేవలం 200 కోట్ల రూపాయలు కేటాయించడం దారుణం అన్నారు. 45 లక్షల గ్రామీణ కుటుంబాలు ఆధారపడిన రంగానికి కేంద్ర ప్రభుత్వం నిర్లక్ష్యం చేస్తుందని విమర్శించారు. చేనేత కుటుంబాలకు అవసరమైన విధానాలు కూడా రూపొందించకుండా కేంద్ర ప్రభుత్వం చేనేత కార్మిక కుటుంబాలకు తీరనిఅన్యాయం చేసిందని విమర్శించారు. ఇప్పటికే ముడి సరుకులు ధరలు పెరిగి ఒకవైపు ఉత్పత్తి పరికరాలు అందుబాటులో లేక చేనేతలు తీవ్రంగా ఇబ్బంది పడుతున్నారు అన్నారు. మరోవైపు జీఎస్టీ తో చేనేత రంగం పూర్తిగా దెబ్బతినే పరిస్థితి ఏర్పాటు అయిందని జిఎస్టిని రద్దు చేస్తామని ఎక్కడ చెప్పిన



దాఖలు లేవన్నారు. కేంద్ర ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే దేశీయ వస్త్ర మార్కెట్‌కు ప్రాధాన్యత ఇవ్వాలని చెప్పేసి చెబుతూ కేవలం మాటల్లో తప్ప చేతుల్లో ఎక్కడ లేదని కనీసం ఇప్పటికైనా అధిక సంఖ్యలో బడ్జెట్ కేటాయించి తన చిత్తశుద్ధిని నిరూపించుకోవాలని అన్నారు. రాష్ట్రంలోని కూటమి ప్రభుత్వమైన చేనేతలకు న్యాయం చేయాలని పార్లమెంటులో ఎంపీలు రాష్ట్రానికి రావాల్సిన నిధుల పైన గట్టిగా నిలదీసి ప్రధానమైన రంగాలకు అధిక నిధులు రాబట్టాలని డిమాండ్ చేస్తున్నామన్నారు. ఈ సమావేశంలో ఆంధ్రప్రదేశ్ చేనేత కార్మిక సంఘం నాయకులు వెంకటరమణ, మధు, శ్రీనివాసులు,గురుస్వామి తదితరులు పాల్గొన్నారు.

# అంకాలమ్మ గూడూరు పాఠశాలలో ఘనంగా వసంత పంచమి వేడుకలు



సింహాద్రిపురం, మేజర్‌న్యూస్ : సింహాద్రిపురం మండలం అంకాలమ్మ గూడూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు భాస్కర్ సమక్షంలో ఉపాధ్యాయులు విద్యార్థులు చదువుల తల్లి సరస్వతి పూజ నిర్వహించడం జరిగింది. అనంతరం ఉపాధ్యాయురాలు శ్రీదేవి ఏర్పాటు చేసిన అన్న ప్రసాదాలు విద్యార్థులకు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయ బృందం వెంకటరామిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థి పై చేయి చేసుకున్న రవికుమార్ పై వెంటనే చర్యలు తీసుకోవాలి-ఏబీవీపీ



కాశినాయన, మేజర్‌న్యూస్: అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ (ఏబీవీపీ)ఆధ్వర్యంలో కడప జిల్లా కాశినాయన మండలం నరసాపురం గ్రామంలోని ఎస్సీ బాలుర వసతి గృహంలో విద్యార్థి అవినాష్ పై చేయి చేసుకున్నటువంటి కమాటి రవికుమార్‌ని తక్షణమే విధుల నుంచి తొలగించి దూర ప్రాంతానికి బదిలీ చేయాలని ఈరోజు కడప కలెక్టర్ ఆఫీస్‌లో జరుగుతున్నటువంటి ప్రజా సమస్యల పరిష్కార వేదిక లో కలెక్టర్ గారికి వినతి పత్రం అందజేసిన ఏబీవీపీ నాయకులు.

# సుందరంగా ముస్తాబవుతున్న పొలతల పుణ్యక్షేత్రం



పెండ్లిమర్రి, మేజర్‌న్యూస్ : పెండ్లిమర్రి మండలంలోని పొలతల పుణ్యక్షేత్రం రాబోయే శివరాత్రి సందర్భంగా సర్వాంగ సుందరంగా తయారయేందుకు శివరాత్రి దైవ దర్శనానికి వచ్చే భక్తులకు అన్ని సౌకర్యాలు వుండే విదంగా ఆలయ ఈవో కృష్ణ నాయక్, సిరిగిరెడ్డి రాజారెడ్డి ల ఆధ్వర్యంలో భక్తుల సౌకర్యార్థం ఆలయ పరిధిలోని అన్ని ప్రాంతాలలో పరిశుభ్రంగా ఉండటం కోసం ఇప్పటినుండే పనులు ప్రారంభించడం విశేషం.

# ప్రమాద స్థలాలను గుర్తించిన డిఈ, సిఐ



యర్రగుంట్ల, మేజర్‌న్యూస్ : యర్రగుంట్ల మండల పరిధిలోని జాతీయ రహదారులలో తరచుగా జరుగుచున్న ప్రమాద స్థలాలను గుర్తించి వాటికి ఇరు వైపుల హెచ్చరిక బోర్డులను మరియు వేగ నియంత్రణ బోర్డులను ఏర్పాటు చేయాలని డీఈ చంద్రశేఖర్ రెడ్డి, సీఐ నరేష్ బాబు గుర్తించారు. వారు మాట్లాడుతూ ప్రమాదాలు తరచూ జరుగుతున్న చోట్ల ప్రమాద హెచ్చరిక బోర్డులు స్పీడ్ బ్రేకర్స్ ఎర్పాటు చేయాలని తెలిపారు. సిఐ మాట్లాడుతూ యర్రగుంట్ల స్టేషన్ పరిధిలోని పొట్లదుర్తి, చిలమకూరు, యర్రగుంట్ల సమీపంలో ఎక్కువగా ప్రమాదాలు జరుగుతున్నాయని తెలిపారు. వాటిపై ప్రత్యేక దృష్టి సారించాలని సిఐ నరేష్ బాబు డిఈ చంద్రశేఖర్ రెడ్డి ని కోరారు. ఈ కార్యక్రమంలో డీఈ, సిఐ తో పాటు ఏఈ విశ్వనాథ్ రెడ్డి, ఏఎస్ఐ రాజారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# సైబర్ క్రైమ్స్ పై అవగాహన పెంపొందించుకోవాలి

**భారతీయ స్టేట్ బ్యాంక్ అసిస్టెంట్ మేనేజర్ కె.ఉదయ్**




మైదుకూరు, మేజర్‌న్యూస్: సైబర్ క్రైమ్స్, ఆర్థిక అక్షరాస్యత పట్ల ప్రజలు అవగాహన పెంచుకోవాలని వనిపెంట భారతీయ స్టేట్ బ్యాంక్ అసిస్టెంట్ మేనేజర్ కె.ఉదయ్ పిలుపుని చ్చారు. గంజికుంట గ్రామం నందు నందు రిజర్వ్ బ్యాంకు వారి సౌజన్యంతో హెల్త్ ఎడ్యుకేషన్ అండ్ రూరల్ డెవలప్మెంట్ సొసైటీ ఆధ్వర్యంలో డిపాజిటర్ ఎడ్యుకేషన్ అండ్ అవేర్నెస్ ప్రోగ్రాం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు పొదుపు సంఘాల మహిళలు సైబర్ క్రైమ్స్ పట్ల జాగ్రత్తగా ఉండాలని ఫోన్లలో వ్యక్తిగత సమాచారాలు ఓటీపీలు షేర్ చేయరాదని సైబర్ నేరగాళ్ల వలలో చిక్కదని జాగ్రత్తగా ఉండాలని ప్రజలకు సూచించారు. రిటైర్డ్ ఏపీజీవీ సీనియర్ మేనేజర్ కృష్ణారెడ్డి మాట్లాడుతూ లావాదేవీలు పొదుపు నిర్వహణ డిజిటల్ లావాదేవీలు మొబైల్స్ కొచ్చే లింకు పట్ల జాగ్రత్త వహించాలని ప్రజలకు ఇలాంటి అవేర్నెస్ ప్రోగ్రామ్స్ ఎంతగానో ఉపయోగపడతాయని తెలిపారు. హిడ్స్ సంస్థ. కోఆర్డినేటర్ ఉదయ్ కుమార్ మాట్లాడుతూ సైబర్ క్రైమ్స్,బ్యాంకు లావాదేవీల గురించి మా హెడ్స్ సంస్థ ద్వారా గ్రామీణ ప్రాంతాల్లో అర్బన్ ప్రాంతాల్లో సెమీ అర్బన్ ప్రాంతాల్లో ఈ అవగాహన విరివిగా ఏర్పాటు చేస్తున్నామని సదస్సులను ప్రజలు ఉపయోగించుకొవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కె .ఎస్ .రూరల్ మీడియా కళాజాత బృందం కళా ప్రదర్శన ఎంతగానో ఆకట్టుకున్నది. ఈ కార్యక్రమంలో సచివాలయ సిబ్బంది. గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# రాష్ట్ర స్థాయికి ఎన్నికైన ఉషోదయ విద్యార్థులు




యర్రగుంట్ల, మేజర్‌న్యూస్ : మండల పరిధిలోని చిలమకూరు గ్రామంలోని ఉషోదయ ఇంగ్లీష్ మీడియం విద్యార్థులు కడపలో ఆదివారం జరిగిన విశ్వం ఎడ్యుటెక్ సొల్యూషన్ అబకస్ కాంపిటీషన్‌లో జూనియర్ విభాగం చెందిన విద్యార్థినిలు ఆఫియా అంజుమ్, స్టార్ జూనియర్స్ విభాగంలో తన్విక మొదటి బహుమతులు గెలుచుకోవడమే కాకుండా ఈనెల 9 న విజయవాడలో జరిగే రాష్ట్రస్థాయి పరీక్షలకు ఎంపిక కావడం కరస్పాండెంట్ శివ నారాయణ సోమవారం హర్షం వ్యక్తం చేశారు. విద్యార్థినిలు పాఠశాలకు,బహుమతులు సాధించడానికి శిక్షణ ఇచ్చిన ఉపాధ్యాయురాలు పద్మజ, రజీయాలను కరస్పాండెంట్ తోటి ఉపాధ్యాయుల సమక్షంలో, విద్యార్థినీ విద్యార్థుల ఆధ్వర్యంలో అభినందించడం జరిగింది.

# ఆటో డ్రైవర్లు తప్పనిసరిగా యూనిఫాం ధరించాలి

## అర్బన్ ఎస్ఐ సత్యనారాయణ

బద్వేల్, మేజర్‌న్యూస్ : బద్వేలు పట్టణంలోని ఆటో డ్రైవర్లు తప్పనిసరిగా యూనిఫామ్ ధరించాలని అర్బన్ ఎస్సై సత్యనారాయణ తెలిపారు. ఈ సందర్భంగా ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లా ఎస్పీ ఈ.జి అశోక్ కుమార్ ఆదేశాల మేరకు బద్వేలు పట్టణంలో ఎస్.ఐ సత్యనారాయణ ఆధ్వర్యంలో ఆటో డ్రైవర్లకు రోడ్ సేఫ్టీ పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. అనంతరం ఆటో నడిపే డ్రైవర్లు కు తప్పనిసరిగా లైసెన్స్ కలిగి ఉండాలని, యూనిఫామ్ ధరించాలని, ట్రాఫిక్ రూల్స్‌ను అనుసరించి వాహనం నడపాలన్నారు. ఆటోలోపరిమితి కి మించి ప్రయాణికులను తీసుకెళ్లకూడదని ఆయన తెలిపారు. మద్యం సేవించి ఆటో నడపకూడదన్నారు. అదేవిధంగా వాహనాలను అతి వేగంతో డ్రైవింగ్ చేయరాదని అలా వాహనాలు నడిపిన వారిపై చట్టప్రకారం చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అంతేకాకుండా వాహనాలు ట్రాఫిక్కు అంతరాయం కలిగించకుండా ఒక పద్ధతి ప్రకారం రోడ్డుకు సైడ్ నా నిలబెట్టుకొని ప్రయాణికులను ఎక్కించుకోవాలన్నారు అలా కాకుండా ఇస్తాను సార్ ట్రాఫిక్కు అంతరాయం కలిగించే విధంగా అధికమిస్తే వారిపై కఠినమైన



చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు.స్థానికనాలుగు రోడ్ల కూడలి సమీపంలో ఆటో డ్రైవర్ల సమావేశం నిర్వహించిన అనంతరం వాహనదారులకు అదేవిధంగా ప్రజలకు ట్రాఫిక్ నియమ నిబంధనలు గురించిఅవగాహన కల్పిం చారు. ఈ సమావేశం ఏఎస్ఐ పోలీస్ కానిస్టేబుల్స్ హోంగార్డులు పాల్గొన్నారు. అనంతరం వాహనాలను తనిఖీ చేసి వాహనానికి సంబంధించిన పత్రాలు పరిశీలించారు.

# పిల్లల్లో ప్రతిభను వెలికితీసేందుకు బాలోత్సవం

## కడప బాలోత్సవంలో సత్తా చాటిన గ్లోబల్ పబ్లిక్ స్కూల్ విద్యార్థులు



లక్కిరెడ్డిపల్లె, మేజర్‌న్యూస్ : పిల్లల్లో ప్రతిభను వెలికితీసేందుకు బాలోత్సవం తోడ్పడుతుందని గ్లోబల్ పబ్లిక్ స్కూల్ కరస్పాండెంట్ దాక్షాయిని అన్నారు.ఫిబ్రవరి 1,2 వ తారీఖులలో కడప నగరం మరియాపురం సెయింట్ జోసెఫ్ హై స్కూల్లో నిర్వహించినటువంటి కడప బాలోత్సవం కార్యక్రమంలో గ్లోబల్ పబ్లిక్ స్కూల్ విద్యార్థులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ బాలోత్సవ కార్యక్రమాల విస్తరణకు అందరూ సహకరించాలన్నారు.ప్రతీ రోజు విద్యార్థులు తమ పాఠ్యపుస్తకాలతోపాటు గ్రంథాలయాల్లో పుస్తకాలు అధ్యయనం చేయాలన్నారు. ఈ సందర్భంగా బి హనీష్ (3వ తరగతి) కథలు చెప్పడంలో ద్వితీయ బహుమతి,శరత్ కుమార్ (4వ తరగతి) తృతీయ బహుమతి మట్టి బొమ్మను తయారు చేయడం, శీర్షిక (4వ తరగతి) ద్వితీయ బహుమతి ఫాన్సీ డ్రస్ విభాగంలో, మరియు నందకిషోర్ జోష్మిత బృందానికి జానపద నృత్యంలో ప్రోత్సాహక బహుమతులు లభించినట్లు కరస్పాండెంట్ తెలిపారు.

# రైతాంగాన్ని ఆదుకొనేందుకు చెరువులకు నీళ్లు నింపుతాం

## మాజీ ఎమ్మెల్సీ బిటెక్ రవీంద్రనాథ్ రెడ్డి

వేంపల్లె, మేజర్‌న్యూస్ : పులివెందుల నియోజకవర్గంలోని ఆయా గ్రామాల్లో ఉన్న చెరువులకు నీళ్లు నింపి రైతాంగాన్ని, ప్రజలకు నీటి ఎద్దడి తలెత్తకుండా ఉండేందుకు కృషి చేస్తున్నట్లు మాజీ ఎమ్మెల్సీ, పులివెందుల ఇన్‌ఛార్జ్ బిటెక్ రవీంద్రనాథ్ రెడ్డి పేర్కొన్నారు. సోమవారం మండలంలోని బక్కన్నగారిపల్లె చెరువుకు ఇరిగేషన్ ఈఈ రాజశేఖర్, టిడిపి మండల పరిశీలకుడు రఘునాథ్ రెడ్డి, జిల్లా కార్యదర్శి ఎస్పీ జయరామిరెడ్డి, టిడిపి మండల కన్వీనర్ రామమునిరెడ్డి, ఫైనాన్స్ కార్పొరేషన్ మాజీ డైరెక్టర్ మహమ్మద్ షబ్బీర్‌లతో కలిసి మాజీ ఎమ్మెల్సీ బిటెక్ రవీంద్రనాథ్ రెడ్డి టెంకాయ కొట్టి నీటిని విడుదల చేశారు. అలాగే అంతకు ముందు ఆలయంలో పూజలు చేసి ఆలయ అభివృద్ధికి రూ 50 వేలు నగదును అందజేశారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్సీ బిటెక్ రవీంద్రనాథ్ రెడ్డి మాట్లాడుతూ అవకాశం ఉన్న చెరువులు అన్నింటికి నీటితో నింపే పక్రియను చేపట్టడం జరుగుతుందని చెప్పారు. నీరు లేక పోవడంతో బక్కన్నగారిపల్లె చెరువు ఎండి పోయిందని కాబట్టి భవిష్యత్తులో నీటి సమస్య రాకుండా ఉండేందుకు బక్కన్నగారిపల్లె చెరువును నీటితో నింపుతున్నట్లు చెప్పారు. ప్రస్తుతం ఉన్న బక్కన్నగారిపల్లె చెరువు కెపాసిటీని పెంచేందుకు అవకాశం ఉందని ఇంజనీరింగ్ అధికారులు చెప్పడం జరిగిందని కాబట్టి చెరువు కెపాసిటీని పెంచేందుకు కృషి చేస్తానని చెప్పారు. వైఎస్ కుటుంబం 10 సంవత్సరాలు పాటు సిఎం హోదాలో పని చేసి కూడ పులివెందుల నియోజకవర్గంలో నీటి ఎద్దడిని తీర్చక పోవడం దారుణమని అన్నారు. వేంపల్లెలోని కొన్ని గ్రామాలతో పాటు చక్రాయపేట, పులివెందుల మున్సిపాలిటీలో తాగునీటి సమస్యను తీర్చ లేదని అన్నారు. రూ 6 వేల కోట్ల పనులు చేసిన కూడ వేసవి కాలం ప్రారంభం కాక ముందే పులివెందుల నియోజకవర్గంలో నీటి సమస్య రావడం బాధాకరం అన్నారు. చక్రాయపేట మండలంలో చాలా దుర్భరమైన పరిస్థితి నెలకొంది అన్నారు. త్రాగునీటి సమస్య ఉందంటే వైఎస్ఆర్, జగన్ రెడ్డిల పరిపాలన ఎలా ఉందో అర్థం అవుతుంది అన్నారు. ప్రజలు కూడ ఆ



లోచించాల్సిన అవసరం ఉందని చెప్పారు. నీటి సమస్యపై చక్రాయపేటలో అధికారులే స్వయంగా నాకు ఫోన్ చేసి త్రాగునీటి సమస్యపై పిర్యాదు చేస్తున్నారంటే పరిస్థితి ఎలా ఉందో అర్థం అవుతుంది అన్నారు. గతంలో వైఎస్ కుటుంబం అధికారం పెట్టుకొని కూడ త్రాగునీటి సమస్య తీర్చక పోవడం భాధకరం అన్నారు. నీటి సమస్యపై జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లడం జరిగిందని అయన కూడ విజిట్ చేస్తానని హామీ ఇచ్చారు అన్నారు. నీటి సమస్య రాకుండా ఉండేందుకు ప్రస్తుతానికి ఆర్ డబ్ల్యుఎస్ అధికారులు 20 బోర్లు కూడ మంజూరు చేయడం జరిగిందని చెప్పారు. వేసవిలో పులివెందుల నియోజకవర్గంలో ఏ గ్రామాల్లో కూడ నీటి ఎద్దడి రాకుండా చర్యలు చేపట్టడం జరుగుతుందని చెప్పారు.నందిపల్లె చెరువుకు కూడ త్వరలో నీళ్లను వదలడం జరుగుతుంది అన్నారు. కావాల్సిన నీరు ఉండి కూడ గతంలో చెరువులకు నీళ్లు వదలక పోవడం శోచనీయమన్నారు. చెరువులకు చిన్న చిన్న సమస్యలు ఉంటే వాటిని మరమ్మతులు చేయడం జరుగుతుందని తెలిపారు. ప్రతి చెరువుకు నీటిని అందిస్తామని తెలిపారు. త్రాగునీటి సమస్య ఉంటే మా దృష్టికి తీసుకొని వస్తే పరిష్కారం చేస్తామని ఎమ్మెల్సీ హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో టిడిపి నేతలు నాయక్, వేమా కుమార్, మహమ్మద్ ఇనాయతుల్లా, రామగంగిరెడ్డితో పాటు టిడిపి నేతలు పాల్గొన్నారు.

# 36వ జాతీయ రహదారి భద్రతా మాసోత్సావాల వేడుకులు




కమలాపురం, మేజర్‌న్యూస్ : 36 వ జాతీయ రహదారి భద్రతా మాసోత్సావాల వేడుకులు భారతి సిమెంట్ నందు ఘనంగా నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమములో భాగంగా ప్లాంటు మైయిన్ గేట్ అవరణములో భద్రతా పతాక ఆవిష్కరణతో పాటు ఉద్యోగులు మరియు కార్మికులు అందరి చేత రహదారి భద్రతా ప్రతిజ్ఞను చేయించారు.దినిలో భాగంగా ప్లాంటు సి.యం.ఓ.యం.సాయి రమేష్ రహదారి భద్రతా చిట్కాలు కలిగిన కార్డును ఉద్యోగులు, కార్మికులు, కాలని స్కూల్ పిల్లలకు అందచేసారు. ఆయన మాత్లాడుతు రహదారి లో వెళ్ళేటప్పుడు అన్ని భద్రతా ప్రమాణలను పాటించాలని అలాగే వాహనమును నడుపునప్పుడు హెల్మెట్ (టూవీలర్), సీట్ బెల్ట్ (ఫోర్ వీలర్)తప్పకుండా ఉపయోగించాలని చెప్పారు.రహదారి భద్రత కోరకు ఉద్యోగులు టూ వీలర్ నందు ప్లాంటు గేటు నుండి నల్లలింగాయపల్లి గ్రామము అంతటా ర్యాలి నిర్వహించారు. ఈ కార్యక్రమములో లాజిస్టిక్స్ హేడ్ .కలిశెట్టి , హెచ్.ఆర్. హేడ్ యస్.వి. గోపాల్ రెడ్డి, ప్రాజెక్ట్స్ హేడ్ ఎ .జగదీశ్వర రెడ్డి , భద్రతా అధికారి జి.మహేశ్వర రెడ్డీ మరియూ ఉద్యోగుల, కార్మికులు అందరూ పాల్గొన్నారు.

# ఎన్‌పిఎస్ఎస్ యాప్‌ను ప్రతి రైతు డౌన్లోడ్ చేసుకోవాలి

## డిడిఏ రమణారెడ్డి. ఏవి, నరసింహారెడ్డి

కమలాపురం, మేజర్‌న్యూస్:ఎన్‌పిఎస్ఎస్ యాప్‌తో రైతులకు ఎంతో మేలు అని ప్రతి రైతు ఈ యాపు డౌన్లోడ్ చేసుకోవాలని డిడిఏ రమణారెడ్డి తెలిపారు సోమవారం కమలాపురం డివిజన్ పరిధిలోని వ్యవసాయ సహాయ సంచాలకులు కార్యాలయం నందు సమీక్ష సమావేశం నిర్వహించారు . ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా డిడిఏఎఫ్ టి.సి. రమణా రెడ్డి ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామ వ్యవసాయ సహాయకులు (ఎన్ పి ఎస్ ఎస్ నేషనల్ సర్విల్లన్స్ సిస్టం యాప్, సిఎల్ఎఫ్, క్రాప్ లైఫ్ సిస్టం యాప్ నందు పంటలలో వచ్చే పురుగులు మరియు తెగుళ్ళ పోటోలను అప్లోడ్ చేయాలని సూచించారు. ఎన్‌పిపిఎస్ యాప్‌ను రైతులు అందరూ డౌన్లోడ్ చేసుకోవాలని తెలిపారు.అలాగే ఈ పంట మరియు వికేవైసీ లను పూర్తిచేయాలని తెలియచేశారు. సహాయ వ్యవసాయ సంచాలకులు ఏవి నరసింహ రెడ్డి మాట్లాడుతూ బుడ్డ శనగ పంట పంట కోత ప్రయోగాలని పూర్తి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ అధికారి నాగ భూషణం ఎన్ పి ఎస్ ఎస్ మరియు సి ఎల్ ఎస్ యాప్ పని తీరు గురించి తెలియచేశారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారులు సరస్వతి, శ్యామ్ బాబు,శ్రీకాంత్ రెడ్డి ,సంతోషిణి, వ్యవసాయ విస్తరణ అధికారి దస్తగిరి మరియు గ్రామ వ్యవసాయ సహాయకులు పాల్గొన్నారు.



# డిఎఫ్ఓను మర్యాదపూర్వకంగా కలిసిన టిడిపి నేత రితీష్ రెడ్డి..!

బద్వేల్, మేజర్‌న్యూస్ : కడప జిల్లా అటవీ అధికారి వినీత్ కుమార్‌ని బద్వేల్ నియోజకవర్గం ఇంచార్జ్ రితీష్ రెడ్డి సోమవారం డిఎఫ్ ఓ కార్యాలయం నందుమర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు. డిఎఫ్ఓ పలు సమస్యలపై రితీష్ రెడ్డి కాశి నాయన మండలంలో వెలసి ఉన్నశ్రీ అవధూత కాశినాయన స్వామి దేవస్థానం సంబంధించి ప్రాంతం ఫారెస్ట్ భూభాగంలో ఉన్నదని కొద్ది రోజులుగా భక్తులకు అధికారులకు వివాదం నెలకొన్న విషయం ఆయన దృష్టికి తెచ్చారు ఆ సమస్యపై దృష్టి సారించి భక్తుల మనోభావాలు దెబ్బతినకుండా ఫారెస్ట్ క్లియరెన్స వచ్చే విధంగా సహకరించాలని ఆయన కోరారు.అదేవిధంగా వచ్చే శివరాత్రి వేడుకలకు మహా పుణ్యక్షేత్రమైనటువంటి శ్రీలంకమల్ల రామలింగేశ్వర స్వామిని దర్శించుకునేందుకు అధిక సంఖ్యలోభక్తులు పాల్గొంటారని. అదేవిధంగా క్షేత్రానికి వాహనాలు అధిక సంఖ్యలో రావడం వల్ల ఆ రోడ్డు మార్గాన వెళ్లాలంటే రహదారి సరిగా లేదని భక్తులకు అసౌకర్యం కలిగించకుండా రోడ్ల మరమ్మత్తులను చేయించే విధంగా అధికారులకు ఆదేశాలు ఇవ్వాలని ఆయన కోరారు. .



# చిటిమిటి చింతల గ్రామ ప్రజలకు ఇళ్ల స్థలాలు సాగు భూమి ఇచ్చేవరకు పోరాడతాం

## సిపిఐ జిల్లా కార్యదర్శి గాలి చంద్ర

జమ్మలమడుగు మేజర్‌న్యూస్:మండలం లోని చిటిమిటి చింతల గ్రామంలోని ప్రజల యొక్క భూములు ఇల్లు కోల్పోయిన వారికి తక్షణమే నష్ట పరిహారం చెల్లించాలని లేదంటే వారిభూములు వారికి తిరిగి ఇవ్వాలని సిపిఐ జిల్లా కార్యదర్శి గాలి చంద్ర డిమాండ్ చేశారు. సోమవారం నాడు చిటిమిటి చింతల గ్రామస్తులతో కలిసి ఆర్డీవో కార్యాలయం వద్ద ఆందోళన చేపట్టి అనంతరం ఆర్డిఓ సాయి శ్రీ కి వినతిపత్రం ఇవ్వడం జరిగింది.ఈ సందర్భంగా గాలి చంద్ర మాట్లాడుతూ బళ్లారి నుండి గుంతకల్లు వరకు ఏర్పాటు చేసినటువంటి నేషనల్ హైవే పనుల్లో భాగంగా చిటిమిటి చింతల గ్రామ ప్రజల యొక్క భూములు ఇళ్ల స్థలాలు సర్వం కోల్పోయే పరిస్థితి ఏర్పడిందని తక్షణమే ప్రభుత్వం వారికి నష్టపరిహారం చెల్లించిన తర్వాతనే పనులు చేపట్టాలని ఆయన అధికార యంత్రంగాన్ని కోరారు గతంలో బ్రాహ్మణి స్టిల్ ప్లాంట్ కు భూములు ఇచ్చిన కూడా వారికి ఉద్యోగాలు కల్పించడంలో బ్రహ్మిని యాజమాన్యం పూర్తిగా విఫలం అయిందని భూములు కూడా కారు చౌకగా బ్రహ్మణి యాజమాన్యం దక్కించుకుందని వారు ఆవేదన వ్యక్తం చేశారు.బ్రాహ్మిని స్టీల్ ప్లాంట్ ఏర్పడితే తమ బతుకుల బాగుపడతాయని తమ పిల్లలకు ఉద్యోగ అవకాశాలు వస్తాయని ఎంతో ఆశగా ఎదురుచూన చిటిమిటి చింతల గ్రామస్తులకు దాదాపు17సంవత్సరాలుగా నిరాశ మిగిలింది అన్నారు కొండ ప్రాంతాల్లో ఉన్న గిరిజన ప్రజలు కనీస సౌకర్యాలకు నోచుకోలేక తాగడానికి మంచినీరు కూడా లేని పరిస్థితి ఇవాళ చితిమితి చింతల గ్రామంలో ఉందని ఆయన ఆవేద వ్యక్తం చేశారు వెంటనే చిటిమట్టి చింతల గ్రామ ప్రజలకు ఇల్లు స్థలాలతో పాటు సాగు భూమి ఇచ్చేవరకు ఈ ఉద్యమం ఆగదని ఆయన తెలిపారు.ఈ కార్యక్రమంలో గిరిజన సమాఖ్య జిల్లా అధ్యక్షులు శంకర్ నాయక్ సిపిఐ జమ్మలమడుగు నియోజకవర్గ నాయకులు ప్రసాదు, మనోహర్ బాబు, మధు, శ్రీనివాసులు, శంకర్,సుబ్బన్న,నాగేంద్ర బాలాజీ నాయక్, హనుమంతు నాయక్, సోమల నాయక్ గ్రామస్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



# వేదమంత్రాల మధ్య అక్షరాభ్యాసం హోమా పూజలు



పులివెందుల అర్బన్, మేజర్‌న్యూస్ : పులివెందులలోని శ్రీ సరస్వతీ విద్యా మందిరం పాఠశాల యందు శ్రీ పంచమి అయిన శ్రీ సరస్వతీ మాత జన్మదినం రోజు కావడం చేత హోమము మరియు వేదమంత్రాల మధ్య పిల్లలకు అక్షర స్వీకారం చేయించే కార్యక్రమం మరియు హోమాలు చాలా ఘనంగా జరిగింది. వేద పండితులతో వసంత పంచమి యొక్క విశిష్టత గురించి తెలియజేసి భజన చేయించారు. ఈ కార్యక్రమానికి 80 మంది పిల్లల చేత అక్షర స్వీకార కార్యక్రమం చేయించడం జరిగింది.ఈ కార్యక్రమాన్ని పాఠశాల ప్రబంధ కారిణి సభ్యులు మరియు పాఠశాల ప్రధానాచార్యులు, ఆచార్య బృందం అందరూ కలిసి విజయవంతం చేశారని పాఠశాల ప్రధానాచార్యులు జి.వి రాజ్యలక్ష్మి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సరస్వతి విద్యా మందిరం అధ్యాపక సిబ్బంది చిన్నారులు తదితరులు పాల్గొన్నారు.

# దేశ ప్రజలపై జాతీయ ఆర్థిక వ్యవస్థ పై దోపిడీ బడ్జెట్- సిపిఎం

పోరుమామిళ్ల, మేజర్‌న్యూస్: కేంద్ర ప్రభుత్వ ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతారాం ప్రవేశపెట్టిన బడ్జెట్ ఆంధ్రప్రదేశ్‌కు నష్టదాయకమని పోరుమామిళ్ల మండలం సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం చేపట్టారు.ప్రజావ్యతిరేక కేంద్ర బడ్జెట్ 2025-26 ను సిపిఎం పార్టీ ఖండిస్తోంది అని సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు షేక్ గౌసియాభేగం, మండల కార్యదర్శి యన్ .భైరప్రసాద్ లు పేర్కొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బీజేపీ, ఎన్డీఏ ప్రభుత్వ ఆర్థిక మంత్రి ప్రవేశపెట్టిన 2025-26 కేంద్ర బడ్జెట్ పూర్తిగా కార్పొరేట్ అనుకూల, ప్రజావ్యతిరేక విధానాన్ని కొనసాగించింది. ప్రగతిశీల, ప్రజా సంక్షేమ ఉద్దేశాలను ముసుగుగా ఉపయోగించుకుంటూ, మోసపూరిత విధానాలను అనుసరించింది. ప్రభుత్వం తన స్వంత ఆర్థిక సర్వే (2023-24) నివేదికలో వెల్లడి చేసిన, మహమ్మారి కాలానికి ముందు స్థాయికి కూడా చేరని వేతన ఉద్యోగులు, స్వయం ఉపాధిలో ఉన్న కార్మికుల ఆదాయ స్థితిగతులను పూర్తిగా విస్మరించిందన్నారు. కార్పొరేట్ లాభాలు 15 ఏళ్ల గరిష్ఠ స్థాయికి చేరుకోవడాన్ని ప్రోత్సహించిందని, దీని ద్వారా ఈ ప్రభుత్వం మితిమీరిన "వికసిత్ భారత్" కార్యక్రమం ప్రజలకు విపరీత నష్టం కలిగించే కుట్రగా బయటపడిందనీ అన్నారు. దేశ ఆర్థిక వ్యవస్థ మందగించడం, కోట్లాది మంది ప్రజల జీవనోపాధిపై దాని ప్రభావం, మరోవైపు కార్పొరేట్ కంపెనీలు రికార్డు స్థాయిలో లాభాలను ఆర్జించడయిఈ మొత్తం విధానంలో గల అనైతికతను స్పష్టంగా చూపిస్తున్నాయి అని పేర్కొన్నారు. పరిపుష్ట ఆర్థిక విధానం అవసరమైన సమయం ఈ పరిస్థితిలో, కార్పొరేట్ సంస్థలు మరియు ధనికవర్గాలపై పన్నులను పెంచి, ప్రభుత్వ వ్యయాన్ని పెంచే విధంగా విస్తృత బడ్జెట్ రూపొందించాలి. కానీ, కేంద్ర బడ్జెట్ 2025-26 దీని పూర్తి వ్యతిరేకంగా ఉంది. గత సంవత్సరం 4.9%గా ఉన్న బడ్జెట్ లోటును 4.4%కు తగ్గించడానికి లక్ష్యంగా పెట్టుకోవడం వల్ల ప్రజల సంక్షేమానికి కేటాయింపులు మరింత తగ్గాయని అన్నారు.




విద్యుత్ రంగ ప్రైవేటీకరణను ప్రోత్సహిస్తూ రాష్ట్ర ప్రభుత్వాలు ప్రైవేటీకరణను అమలు చేస్తేనే జీఎస్‌డీపీ 0.5% మేర అదనపు రుణ అవకాశాన్ని కల్పించనున్నట్లు తెలిపిందన్నారు. భీమా రంగంలో విదేశీ పెట్టుబడులను 74% నుండి 100%కు పెంచడాన్ని ఫైనాన్స్ బిల్లో ద్వారా అమలు చేసేందుకు కేంద్రం ప్రయత్నిస్తోంది.రైతాంగం, గ్రామీణ అభివృద్ధికి కేటాయింపులు తగ్గింపు.ఉద్యోగం, కార్మికుల సంక్షేమంపై దారుణ నిర్లక్ష్యం. కడపస్టీల్ ప్లాంట్ ఊసే లేదు రాయలసీమ ప్రత్యేక ప్యాకేజీ లేదు అమరావతి అభివృద్ధి బడ్జెట్ కనపడలేదు. పెండింగ్ ప్రాజెక్టులు బడ్జెట్ కనపడలేదు. రైల్వే జోన్ ప్యాకేజీ లేదు. ఉత్తరాంధ్ర ప్యాకేజీ ఊసే లేదు. మధ్యాహ్న భోజన పథకానికి కేటాయింపు 2022-23లో రూ.12,800 కోట్లుగా ఉండగా, ఇప్పుడు రూ.12,500 కోట్లకు తగ్గించబడింది.ఆశా వర్కర్లకు గౌరవ వేతనం పెంచడం గానీ, మధ్యాహ్న భోజన పథక కార్మికుల వేతనాలు పెంచడం గానీ చేయలేదని మండిపడ్డారు.ప్రజలకు, కార్మికులకు తీవ్రంగా దెబ్బతీసే విధంగా రూపొందించిన బడ్జెట్‌ను సిపిఎం ప్రజలు, కార్మికులు వ్యవసాయకూలీలు,రైతులు కర్షకులు ఉద్యోగులు తీవ్రంగా ఖండిస్తున్నారని తెలిపారు. ఈ ప్రజావ్యతిరేక, కార్మిక వ్యతిరేక, దేశ ద్రోహ బడ్జెట్‌ను నిరసిస్తూ 2025 ఫిబ్రవరి 5న దేశవ్యాప్తంగా పెద్ద ఎత్తున నిరసన కార్యక్రమాలు చేపట్టాలని సిపియం నిర్ణయించిందన్నారు.

# హైదరాబాద్ పబ్లిక్ స్కూల్ కొత్త ప్రిన్సిపల్‌గా అమిత్ సింగ్



కడప ఎడ్యుకేషన్ (మేజర్ న్యూస్) కడప నగర శివార్లలో ఉన్న హైదరాబాద్ పబ్లిక్ స్కూల్ కు కొత్త ప్రిన్సిపల్‌గా అమిత్ సింగ్ ఆహ్వాని యమితులయ్యారు.ప్రముఖ విద్యావేత్తగా, ఆయనకు 17 ఏళ్ల బోధన, పరిపాలన అనుభవం ఉంది. వెల్హామ్ బాయ్స్' స్కూల్, విద్యా దేవి జిందల్ స్కూల్, ది సాగర్ స్కూల్ వంటి ప్రతిష్టాత్మక సంస్థల్లో కీలక పదవులను ఆయన నిర్వహించారు.గవర్నింగ్ కౌన్సిల్ ఛైర్మన్ ఎం.ఏ ఫైజ్‌ఖాన్ అధ్యక్షతన, అమిత్ సింగ్ అధికారికంగా పరిచయం అయ్యారు. ఈ సందర్భంగా ఎం.ఆదిత్య రెడ్డి, మసియుద్దీన్ అహ్మద్, డాక్టర్ స్కంద్ బాలిలు మాట్లాడుతూ సమగ్ర విద్య, క్రీడలు, నాయకత్వం, సృజనాత్మకతను ప్రోత్సహించడం నా లక్ష్యం," అని అమిత్ సింగ్ అన్నారు.ఆయన నేతృత్వంలో, హైదరాబాద్ పబ్లిక్ స్కూల్, కడప విద్యా రంగంలో మరింత ఎదు గుదల అభివృద్ధి సాధించేందుకు సిద్ధంగా ఉందన్నారు.

# నాణ్యత, మైలేజ్ తగిన గుర్తింపు పొందిన టీవీఎస్ : జిఎం కేంద్రాజ్ జోషి

కడప, మేజర్‌న్యూస్ : మోటారు వాహన రంగంలో విశేష గుర్తింపు కలిగి ప్రతి ఒక్కరిచేత ఆదరింపబడుతున్న టీవీఎస్ సంస్థకు చెందిన మరో నూతన షోరూంను ప్రారంభించడాన్ని స్వాగతిస్తున్నామని టీవీఎస్ మోటారు కంపెనీ జీఎం కేంద్రాజ్ జోషి, సీనియర్ ఆడిటర్ ఖాసింఖాన్‌లు తెలిపారు. సోమవారం కడప నగరంలో నూతనంగా ఎంటీఆర్ టీవీఎస్ పేరుతో ఏర్పాటు చేసిన నూతన షోరూంను వారు ప్రారంభించి మాట్లాడారు. ద్విచక్ర వాహన రంగంలో టీవీఎస్ సంస్థ ఇప్పటికే తన ప్రత్యేకతను నిరూపించుకుందన్నారు. నాణ్యతపరంగా, మైలేజ్ పరంగా టీవీఎస్ వాహనాలు ప్రత్యేక గుర్తింపు సాధించాయన్నారు. అటు సంస్థకు చెందిన నూతన షోరూం ప్రజలకు అందుబాటులో ఉండే ప్రాంతంలో ప్రారంభించడం జరిగిందన్నారు. ఇతర వాహనాలతో పోలిస్తే తక్కువ ధరతోపాటు నేటి పరిస్థితులకు అనుగుణంగా వాహనాలను రూపొందించడం జరిగిందన్నారు. అత్యాధునిక టెక్నాలజీ, ఇతర అనేక ఫీచర్లను తయారు చేసిన టీవీఎస్ మోపెడ్, స్కూటర్లు, ఇతర వాహన సేవలను ప్రజలు సద్వినియోగం



చేసుకోవాలని వారు కోరారు. అనంతరం షోరూం అధినేత తేజేశ్వర్ టీవీఎస్ వాహనాల ప్రాధాన్యతను తెలియజేశారు. ఈ కార్యక్రమంలో టీవీఎస్ సంస్థ ఏపీ ఏరియా సర్వీస్ మేనేజర్ రొనాల్డ్ రాబర్ట్, సేల్స్ మేనేజర్ వంశీకృష్ణ, షోరూం సిబ్బంది పాల్గొన్నారు.

# వైవీయూ పీజీ మూడో సెమిస్టర్ పరీక్షా ఫలతాలు విడుదల

## ఉత్తమ ఫలితాలు సాధించారంటూ వీసీ ప్రశంస



కడప ఎడ్యుకేషన్ మేజర్‌న్యూస్ : యోగివేమన విశ్వవిద్యాలయం, అనుబంధ కళాశాలల ఎమ్మెస్సీ, ఎంఏ, ఎంకాం మూడో సెమిస్టర్ పరీక్షలలో విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించారని విశ్వవిద్యాలయ ఉపకులపతి ఆచార్య కె. కృష్ణారెడ్డి అన్నారు. సోమవారం తమ చాంబరులో కులసచివులు ఆచార్య పి. పద్మ, పరీక్షల నియంతణ అధికారి ఆచార్య కెఎస్వీ కృష్ణారావుతో కలసి ఎమ్మెస్సీ, ఎంఏ, ఎంకాం గ్రూపులకు సంబంధించి పరీక్షా ఫలితాలను విడుదల చేశారు. ఈ సందర్భంగా ఫలతాలను ఉపకులపతి విశ్లేషిస్తూ ఉత్తీర్ణత శాతం మెజార్టీ కోర్సుల్లో వంద శాతం, మిగిలినవాటిలో 90 శాతం రావడం ప్రశంసనీయమన్నారు. సకాలంలో ఫలితాలు విడుదల చేసిన పరీక్షల విభాగాన్ని ఆయన అభినందించారు. ఆచార్య కెఎస్వీ కృష్ణారావు మాట్లాడుతూ డిసెంబరులో సెమిస్టర్ పరీక్ష పూర్తయ్యాయని తెలిపారు. సకాలంలో పరీక్షా ఫలితాలు విడుదల చేశామన్నారు.ఈ కార్యక్రమంలో సహ పరీక్షల అధికారులు డా. మమత కుమారి, డా.కనుసు శ్రీనివాసులు పాల్గొన్నారు.

# కేంద్ర బడ్జెట్‌తో రాష్ట్రానికి మరింత ఊరట లభించింది

జనసేన పార్టీ నేత డా.. దాసరి రవిశంకర్



వేంపల్లె, మేజర్‌న్యూస్ : కేంద్ర మంత్రి నిర్మలా సీతారామన్ ప్రవేశ పెట్టిన బడ్జెట్ తో ఏపికి మరింత ఊరట లభించిందని జనసేన పార్టీ పులివెందుల నియోజకవర్గ సీనియర్ నేత డా దాసరి రవిశంకర్ తెలిపారు సోమవారం పట్టణంలోని కార్యాలయంలో ఆయన విలేకరులతో మాట్లాడారు. 2025 బడ్జెట్ లో ఏపికి దక్కిన కేటాయింపుల్లో ప్రముఖ మైనవని చెప్పారు.పోలవరానికి రూ 5936 కోట్లు రూపాయలు గతంతో పోలిస్తే రూ 424 కోట్లు అదనంగా కేటాయింపు జరుగిందని చెప్పారు. విశాఖ ఉక్కు కు సంబంధించి 2024-25 కేటాయింపుల్ని రూ 620 కోట్ల రూపాయలు నుంచి 8,622 కోట్ల రూపాయలు పెంచడం ద్వారా హర్షం వ్యక్తంచేశారు. కిసాన్ క్రెడిట్ కార్డు లపై 2025-26 సంవత్సరానికి సంబంధించి రూ 3,295 కోట్ల రూపాయల కేటాయింపు అమలులోకి తెచ్చిన కేంద్ర ప్రభుత్వం ప్యాకేజీ 4/% వడ్డీతో రూ 5 లక్షల వరకు రుణ పరిమితి ఇచ్చిందని తెలిపారు.దీంతో ఏపి లో లబ్ది పొందుతున్న రైతన్నలు 25 లక్షల మంది, జలజీవన్ మిషన్ పెంపుతో 2028 లోపు ఏపి లో 95.53 లక్షల మందికి రక్షతి మంచినీరు సరఫరా తిరుపతి లో ఐఐటీ సామర్థ్యం గతంలో కంటే రెట్టింపు ఉందన్నారు.విశాఖ పోర్ట్ ట్రస్ట్ కు రూ 780 కోట్లు కేటాయింపు ,ఏటి కొప్పాక , ప్రము ఖ బొమ్మల పరిశ్రమలకు టాప్ హబ్ గా భారత్ ఖ్యాతి వాణిజ్య పరంగా తీర్చిదిద్దడం జరుగుతుందని చెప్పారు .2025 బడ్జెట్ లో కేంద్ర ప్రభుత్వం ఆమోదించినందుకు ప్రధాని నరేంద్ర మోడీకి, ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ కు, ఇవి సాధించినందుకు కృషి చేసిన ఏపి సిఎం చంద్రబాబు కు, రాష్ట్ర ఉప ముఖ్య మంత్రి పవన్ కళ్యాణ్ కు కృతజ్ఞతలు తెలియజేశారు.ఈ సమావేశంలో జనసేనపార్టీ యువ నాయకుడు నాగ మల్లికా ర్జున, సీనియర్ నాయకులు మహేష్, మహబూబ్ బాషా తదితరులు పాల్గొన్నారు.

# లక్ష డప్పులు వెయ్యి గొంతుకల సభను విజయవంతం చేయండి



బ్రహ్మంగారిమఠం, మేజర్ న్యూస్ : ఎస్సీ వర్గీకరణ అమలు సాధనకై ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు పద్మశ్రీ మందకృష్ణ మాదిగ ఫిబ్రవరి 7 హైదరాబాద్ నగరంలో తలపెట్టిన లక్ష డప్పులు వెయ్యి గొంతుకుల సభను విజయవంతం చేయాలని బ్రహ్మంగారిమఠం మండల ఎంఆర్పిఎస్ నాయకులు పిలుపునిచ్చారు ఈ సందర్భంగా బ్రహ్మంగారిమఠంలోని స్థానిక ఆది జాంబవ అరుంధతి అన్నదాన సత్రం నందు మండల ఎంఆర్పిఎస్ అధ్యక్షుడు ఎర్రంపల్లి జ్ఞానేశ్వర్ మాదిగ అధ్యక్షతన ఫిబ్రవరి 7 న నిర్వహించు చలో హైదరాబాద్ లక్ష డబ్బులు వెయ్యి గొంతుకలు సభకు సంబంధించిన గోడపత్రాలను ఎమ్మార్పీఎస్ నాయకులు చెన్రాయుడు మాదిగ,నారాయణ మాదిగ,ఆంజనేయులు మాదిగ,చలపతి మాదిగ చేతులు మీదగా వారు విడుదల చేశారు మొదటగా తమ జాతి నాయకుడు ఆరోగ్యశ్రీ ప్రధాత వికలాంగుల ఆత్మబంధువు సుదీర్ఘ మాదిగ జాతి ఉద్యమ పితామహుడు మందకృష్ణ మాదిగ కు ఇటీవల కేంద్ర విడుదల చేసిన పద్మ పురస్కారాలలో పద్మశ్రీ బిరుదు లభించడం తమ జాతికి గర్వకారమని అందుకుగాను మందకృష్ణ మాదిగ చిత్రపటానికి పాలాభిషేకం చేసి మిఠాయిలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ మండల ఉపాధ్యక్షుడు జగన్ కేశవ ఆంటోని బాల గురవయ్య మద్దయ్య తదితరులు పాల్గొన్నారు

# తులసి రెడ్డికి ఘన స్వాగతం పలికిన ఖాజీపేట కాంగ్రెస్ నాయకులు



ఖాజీపేట, మేజర్‌న్యూస్: మైదుకూరులో జరుగుతున్న కార్యక్రమ నిమిత్తమై వెళుతున్న రాజ్య సభ మాజీ సభ్యులు, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ముఖ్య అధికార ప్రతినిధి డాక్టర్ ఎన్.తులసి రెడ్డికి ఖాజీపేట 2 ఎంపీటీసీ , కాంగ్రెస్ నాయకులు వైద్యులు డాక్టర్ ఫయాజ్ అధ్యక్షతన ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా తులసిరెడ్డి విలేఖర్లతో మాట్లాడుతూ ఈసారి కూడా కేంద్ర బడ్జెట్ లో రాష్ట్రానికి,రాయల సీమకు, కడప జిల్లాకు అన్యాయం జరిగిందన్నారు. విభజన చట్టం ప్రకారం కడప జిల్లాలో స్టీల్ ప్లాంట్ ఏర్పాటు చేయాలి.ఈ సారి బడ్జెట్ లో కూడా దీని ప్రస్తావన లేదన్నారు. విభజన చట్టం ప్రకారం రాయలసీమకు, ఉత్తరాంధ్రకు ప్రత్యేక అభివృద్ధి ప్యాకేజీ ఇవ్వాలి.కానీ బడ్జెట్లో ఆ ప్రస్తావన లేదన్నారు. అర్ధాంతరంగా నిలిచిపోయిన కడప – రాయచోటి – మదన పల్లి – బెంగులూరు నూతన బ్రాడ్ గేజ్ రైలు మార్గంకు నిధులు కేటాయించ లేదన్నారు. బడ్జెట్ సమావేశాలు ముగిసేలోగా వీటికోసం ప్రయత్నం చేయాలని రాష్ట్ర ప్రభుత్వానికి తులసి రెడ్డి విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు డాక్టర్ ఫయాజ్, హాజీ గౌస్,ఇస్మాయిల్,అహ్మద్, నరసింహా రెడ్డి, వెంకట్రామి రెడ్డి తదితరులు ఉన్నారు.

# రామాలయ విగ్రహ ప్రతిష్ట లో భూమి రెడ్డి ఉమాదేవి ప్రత్యేక పూజలు



పులివెందుల మేజర్‌న్యూస్: శేషన్న గారిపల్లెలో నూతన రామాలయ విగ్రహ ప్రతిష్ట పూజా కార్యక్రమాలలో భూమిరెడ్డి ఉమాదేవి ప్రత్యేక పూజలు పాల్గొని అమ్మవారి ఆశీస్సులు అందుకున్నారు ఈ కార్యక్రమాల్లో భాగంగా సోమవారం పులివెందుల నియోజవర్గం పంచాయతీలోని శేషన్న గారి పల్లె లో ఓటి కుంట నాయుడు ఎలక్ట్రికల్ కాంట్రాక్టర్ ఆహ్వానం మేరకు రామాలయ విగ్రహ ప్రతిష్ట మహోత్సవంలో భూమిరెడ్డి రామగోపాల్ రెడ్డి సతీమణి శ్రీమతి భూమిరెడ్డి ఉమాదేవి ముఖ్యఅతిథిగా హాజరైన ఆమెకు ఆలయ నిర్వహకులు వేద పండితులు ఆహ్వానం పలికి వారిని సత్కరించి శ్రీ సీతారాముల కల్యాణ మహో త్సవంలో పాల్గొని అమ్మవారి ఆశీస్సులు అందించారు. ఈ సందర్భంగా ఉమా దేవి మాట్లాడుతూ అమ్మవారి విగ్రహ ప్రతిష్ట పూజా కార్యక్రమాల్లో పాల్గొని అమ్మ వారు ఆశీస్సులు పొందడం చాలా సంతోషాన్ని కలిగించడం జరుగుతుందని తెలిపారు ఈ కార్యక్రమంలో గ్రామస్తులు టిడిపి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# గ్యాస్ సిలిండర్ పేలి మహిళలకుతీవ్ర గాయాలు



సింహాద్రిపురం క్రైమ్, మేజర్‌న్యూస్: పులివెందుల నియో జకవర్గం సింహాద్రిపురం మండలం పైడిపాలెంలో సోమవారం గ్యాస్ సిలిండర్ పేలి వెంకట లక్ష్మమ్మ అనే మహిళకు తీవ్ర గాయాలయ్యాయి. స్థానికుల కథనం మేరకు వెంకటలక్ష్మమ్మ తన ఇంటిలోనే సిలిండర్ సమీపంలో ఉన్న కరెంటు స్విచ్ ఆన్ చేయడంతో సిలిండర్ పేలి మంటలు ఆమెకు వ్యాపించాయి. ఆమె భర్త, గ్రామస్థులు వెంటనే మంటలను అదుపు చేశారు. గాయపడిన వెంకటలక్ష్మమ్మను ప్రభుత్వాసుపత్రికి తరలించారు.

# సిరిగిరెడ్డి చిన్నపురెడ్డి నేత్రదానం ఇద్దరు అంధులకు చూపు



వేంపల్లె, మేజర్‌న్యూస్ : వేంపల్లి మండలం టీ వెలమవారి పల్లి గ్రామానికి చెందిన సిరిగిరెడ్డి చిన్నపురెడ్డి (80 సంవత్సరాలు) మరణించడం తో ఆయన కుమారులు చంద్రశేఖర్ రెడ్డి, జగదీశ్వర్ రెడ్డి, కుమార్తె సుధా రాణి, అల్లుడు శివరామి రెడ్డి, కోడళ్ళు గంగా ప్రసాదమ్మ, శివ కుమారి లు నేత్ర దానానికి అంగీకరిస్తూ జిల్లా అంధత్వ నివారణ సంస్థ మరియు స్నేహిత అమృత హస్తం సేవాసమితి అధ్యక్షులు రాజు కి సమాచారం ఇవ్వడం తో టెక్నీషియన్ హరీష్ తో కలిసి మృతుని గ్రామానికి వెళ్లి పార్థివ దేహం నుండి కార్నియా లను సేకరించి హైదరాబాద్ లోని డాక్టర్ అగర్వాల్ నేత్రనిధి కి పంపడం జరిగింది. ఈ సందర్బంగా రాజు మాట్లాడుతూ మనిషి మరణానంతరం మట్టిలో కలసి పోయే నేత్రాలు దానం చేసేందుకు 9866727534 లేదా 7093204537లకు సంప్రదించి నేత్రదానం చేసేందుకు ప్రతి ఒక్కరు ముందుకు వచ్చి అంధ రహిత సమాజం కోసం పాటు పడవలసిన అవసరం ఎంతైనా ఉందని, నేత్రదానం చేసేందుకు వయసు పరిమితం కాదని, కుటుంబంలోని వ్యక్తి లేదా సన్నిహితులు ఏ వయసు వారు మరణించిన వెంటనే దగ్గర లోని నేత్ర సేకరణ కేంద్రం వారిని సంప్రదించి నేత్రదానం చేసినట్టు అయితే ఒక వ్యక్తి నుండి సేకరించిన నేత్రాలు ఇద్దరు అంధుల కు చూపు ఇచ్చే బృహత్కార్యాన్ని ప్రతి కుటుంబం ఒక కుటుంబ సంప్రదాయంగా అలవరచుకోవాలన్నారు. ఈ సందర్బంగా నేత్రదానం చేసిన కుటుంబ సభ్యులకు గ్రామ పెద్దలు, గ్రామస్తులు, బంధువులు, సన్నిహితులు, సేవాసమితి బృందం కృతజ్ఞత అభినందనలు తెలిపారు.

# పులివెందులకు పక్కృతి వ్యవసాయంపై విదేశీ బృందం పర్యటన



పులివెందుల మేజర్‌న్యూస్: ప్రకృతి వ్యవసాయ క్షేత్రాల పరిశీలన చేయనున్న కే ఫ్ డబ్ల్యు ఆర్గనైజేషన్ విదేశీ బృందం. 3 నుండి 7 వ తేది వరకు వైఎస్ఆర్ జిల్లాలో పర్యటించనున్నారు. సోమవారం పులివెందుల ఐజి కార్నర్ నందు సమావేశంలో పాల్గొన్నారు. జిల్లా, రాష్ట్రంలో జరుగుతున్న ప్రకృతి వ్యవసాయ కార్యక్రమాలను తెలుసుకోనున్నారు. ఈ కార్య క్రమం లో జిల్లా ప్రాజెక్ట్ మేనేజర్ ఎస్.వి ప్రవీణ్ కుమార్, ఐజి కార్నర్ అడ్మినిస్ట్రేషన్ ఆఫీసర్ శివ రెడ్డి, విదేశీ బృందం నుండి అన్నా, మార్క్, సంగీత అగర్వాల్, ఇతర రాష్ట్ర బృందం వారు పాల్గొన్నారు.

## ఘనంగా సెయింట్ ఆంటోనిస్ ఇంగ్లీష్ మీడియం స్కూల్లో వసంత పంచమి వేడుకలు



కలసపాడు, మేజర్‌న్యూస్ : కలసపాడు మండలంలోని స్థానిక సెయింట్ ఆంటోనీ ఇంగ్లీష్ మీడియం ఉన్నత పాఠశాలలో వసంత పంచమి వేడుకల ను, పాఠశాల కరస్పాండెంట్ చిత్త రాజశేఖర్ రెడ్డి ,ప్రధానోపాధ్యాయురాలు చిత్తా, ప్రభావతి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా మొదట 50 మంది విద్యార్థుల తల్లిదండ్రులతో జ్యోతి ప్రజ్వలన చేసి సర్వమత సమ్మేళనానికి అనుకూలంగా ప్రార్థనలు చేసి బిడ్డలను ఆశీర్వదించి ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం పాఠశాల కరస్పాండెంట్ చిత్తా, రాజశేఖర్ రెడ్డి మాట్లాడుతూ . చిన్నారి బిడ్డల ఉజ్వల భవిష్యత్తు కోసం వసంత పంచమి రోజున అక్షరాభ్యాసం చేయించుట చాలా మంచిదని ఆయన అన్నారు . అనంతరం ప్రిన్సిపల్ ప్రభావతి మాట్లాడుతూ, చిన్నతనం నుండి తల్లిదండ్రులు బిడ్డలను క్రమశిక్షణగా చూచుకున్నట్లయితే, ఆ బిడ్డలు ఉన్నత శిఖరాలను అధిరోహిస్తారని, అప్పుడు తల్లిదండ్రులకు, విద్య నేర్పే ఉపాధ్యాయులకు, చదివిన పాఠశాలకు, యాజమాన్యానికి, మంచి పేరు తెచ్చిన వారు అవుతారని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు, చిన్నారి విద్యార్థుల తల్లిదండ్రులు అధిక సంఖ్యలో పాల్గొని వసంత పంచమి పండుగ పర్వదినాన్ని జయప్రదం చేశారు.

## మాజీ శాసనసభ్యున్ని సత్కరించిన ఖాజీపేట వైకాపా నాయకులు



ఖాజీపేట, మేజర్‌న్యూస్: వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఆఫీస్‌లో మైదుకూరు మాజీ ఎంఎల్ఏ శెట్టిపల్లి రఘురామిరెడ్డిని ఖాజీపేట వైకాపా నాయకులు ఘనంగా సత్కరించారు. పార్టీ పదవులు స్వీకరించిన ఖాజీపేట వైఎస్ఆర్సీపీ నాయకులు ఆయా హోదాల్లో హాజరైన మొదటి పార్టీ సమావేశ సందర్భంగా రఘురామిరెడ్డిని సత్కరించి కృతజ్ఞతలు తెలియచేసారు. మాజీఎమ్మెల్యేని సత్కరించిన వారిలో జిల్లా జనరల్ సెక్రెటరీ పీవీ రాఘవ రెడ్డి, ఖాజీపేట వైఎస్ఆర్సీపీ మండల అధ్యక్షులు దుగ్గిరెడ్డి మురళి మోహన్ రెడ్డి, మైదుకూరు వైఎస్ఆర్సీపీ రైతు అధ్యక్షులు గంగి రెడ్డి నాగిరెడ్డిలు ఉన్నారు. ఈ కార్యక్రమం లో కేసి కెనాల్ ప్రాజెక్ట్ మాజి ఛైర్మెన్ డీఎల్ శ్రీనివాసులరెడ్డి ఏటూరు నాయకులు అంబటి శివ రెడ్డి, ఎంపిటిసి రాముడు దుంపలగట్టు వెంకట్రామిరెడ్డి, సర్పంచులు కూన వారిపల్లి సుబ్బారెడ్డి, చెమళ్ల పల్లి బుజ్జి, తదితరులు పాల్గొన్నారు.

## ఆర్జీయూకేటీ ఆర్కే వ్యాలీ క్యాంపస్‌లో ఘనంగా వసంత పంచమి వేడుకలు

వేంపల్లె మేజర్ న్యూస్ :ఆర్కే వ్యాలీ క్యాంపస్ నందు సోమవారం జాతీయ సామాజిక సేవ 6 వ బృందం అధికారి గ్రంథాలయాధికారి డా. డి. కోనప్ప ఆధ్వర్యంలో పరమ పవిత్రమైన వసంత పంచమి వేడుకలు ఘనంగా నిర్వహించారు. భారతదేశంలో హిందూ పంచాంగం ప్రకారం, ప్రతి సంవత్సరం మాఘ మాసం శుక్ల పక్షంలో ఐదో రోజు అయిన పంచమిని వసంత పంచమిగా జరుపుకుంటారు. పురాణాల ప్రకారం సరస్వతీ దేవి జన్మించిన రోజునే మనం శ్రీ పంచమిగా జరుపుకుంటాం. ఈ సంధర్భంగా గ్రంధాలయంలో సరస్వతి అమ్మవారి విగ్రహానికి గంధం, పసుపు కుంకుమలతో, పసుపు రంగు పూలతో అలంకరించి, ప్రార్ధన శ్లోకాలతో పాటు సరస్వతి అష్టోత్తర శతనామాలతో, సహస్ర నామాలతో, వేదమంత్రాలతో, భక్తి శ్రద్ధలతో పూజలు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన త్రిబుల్ ఐటీ సంచాలకులు ప్రొఫెసర్ కుమారస్వామి గుప్తా మరియు అడ్మినిస్ట్రేషన్ ఆఫీసర్ డాక్టర్ పి. రవికుమార్ మాట్లాడుతూ చదువుల తల్లి సరస్వతీ దేవి జన్మదినమే శ్రీ పంచమి లేదా వసంత పంచమి అని అంటారని తెలిపారు. పుజానంతరం భక్తులకు, విద్యార్థులకు తీర్థ ప్రసాదాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆర్కే వ్యాలీ గ్రంథాలయ సిబ్బంది, అధ్యాపకులు, విద్యార్థులు ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు పాల్గొన్నారు.

## నూతన ఎస్పీని కలిసిన కాంగ్రెస్ నాయకులు



కడప, మేజర్‌న్యూస్ : వైయస్సార్ జిల్లా నూతన పోలీసు సూపరింటెండెంట్‌గా శ్రీ ఈ.జి. అశోక్ కుమార్ బాధ్యతలు స్వీకరించిన సందర్భంగా, జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షురాలు ఎన్.డి. విజయ జ్యోతి నాయకత్వంలో కడప పార్లమెంటు పరిధిలోని అసెంబ్లీ కోఆర్డినేటర్లు మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆయనను మర్యాద పూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. కడప ఎస్పీ కార్యాలయంలో భేటీ సందర్భంగా ఈ.జి. అశోక్ కుమార్‌ని శాలువాతో సత్కరించి, పుష్పగుచ్ఛం అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా పోలీసు యంత్రాంగం ద్వారా ప్రజలకు మరింత మంచి సేవలు అందించాలని కాంగ్రెస్ నాయకులు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో అసెంబ్లీ కోఆర్డినేటర్లు మూలంరెడ్డి ధ్రువ కుమార్ రెడ్డి (పులివెందుల),బండి జకరయ్య(కడప), ఇర్ఫాన్ భాష (ప్రొద్దుటూరు), అశోక్ కుమార్ రెడ్డి (కమలాపురం) ,అబ్దుల్ సత్తార్, గౌస్ పీర్, సిరాజుద్దీన్, రఫీఖ్ ఖాన్, హరిప్రసాద్, ఇనామ్, శీలం గంగయ్య తదితరులు పాల్గొన్నారు

## అన్ని సంపదలలోకెల్ల విద్యా సంపద గొప్పది

**అట్టి సంపదను దానం చేసిన తలిశెట్టి కుటుంబీకులు ధన్య జీవులు**
**డాక్టర్ నర్రెడ్డి తులసి రెడ్డి**




వేంపల్లె, మేజర్‌న్యూస్ : తల్లి దండ్రులు తమ బిడ్డలకు డబ్బు, బంగారు, ఇల్లు,భూములు,స్థలాలు ఇలా ఇచ్చే అన్ని సంపదల కంటే విద్యా సంపద గొప్పదని ,ఈ సంపదను తల్లిదండ్రులు తమ బిడ్డలకివ్వాలని రాజ్య సభ మాజీ సభ్యులు డాక్టర్ నర్రెడ్డి తులసి రెడ్డి అన్నారు. సోమవారం వేంపల్లి లో తలిసెట్టి సుబ్రమణ్యం జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల 77వ, తలిశెట్టి శేషమ్మ జిల్లా పరిషత్ బాలికో న్నత పాఠశాల 55 వ వార్షికోత్సవం ఎంతో ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా తులసి రెడ్డి మాట్లాడుతూ కొన్ని వందల కోట్ల రూపాయల విలీన చేసే స్థలాన్ని తలిశెట్టీ కుటుంబీకులు పాఠశాల కోసం దానం చేయడం గొప్ప విషయమన్నారు. నైతిక విలువల తో కూడిన విద్యను అందించాలి అన్నారు.స్వామి వివేకానంద,మహాత్మా గాంధీ, మదర్ థెరిస్సా,ఏపీజే అబ్దుల్ కలాం తదితర మహనీయుల సూక్తులను ఆచరణలో పెట్టాలని హితబోధ చేశారు. బాలికా విద్య చాలా ముఖ్యమని, వేంపల్లి బాలికొన్నత పాఠశాల నుండి గత సంవత్సరం16 మంది బాలికలు ట్రిపుల్ ఐటీ కి ఎంపిక కావడం గర్వకారణమని వేంపల్లి సర్పంచ్ శ్రీనివాసులు అన్నారు. ఈ పాఠశాల అభివృద్ధి కోసం తాము సదా సిద్ధంగా వుంటామని స్థల దాతల కుటుంబీకులు కృష్ణానంద్ అన్నారు.విద్యా రంగంలో,క్రీడా రంగంలో విశేష ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతులు,ప్రశంసా పత్రాలు, మెడల్స్ అందజేశారు.ఈ కార్యక్రమం లో స్థల దాతల కుటుంబీకులు, బాలుర పాఠశాల ప్రధాన ఉపాధ్యాయురాలు శివమునెమ్మ, బాలికల పాఠశాల ఇన్చార్జి హెడ్ మాస్టర్ శ్రీనివాసులు,సింగా రెడ్డి ముని రెడ్డి,మండల విద్యాధికారులు రాజశేఖర్, నరసింహా రెడ్డి,నర్రెడ్డి సంగమేశ్వర రెడ్డి,పాత విద్యార్థులు ,పెద్ద సంఖ్యలో పుర ప్రముఖులు పాల్గొన్నారు.

## మైనర్లు వాహనాలు నడిపితే తల్లిదండ్రులకు శిక్ష

**మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ బి.వి ప్రసాద్**



పులివెందుల అర్బన్, మేజర్‌న్యూస్ : మైనర్లు వాహనాలు నడిపితే తల్లిదండ్రులకు శిక్ష తప్పదని పులివెందుల మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ బి వి ప్రసాద్ హెచ్చరించారు. 36 వ జాతీయ రోడ్డు భద్రత మాసోత్సవాల్లో భాగంగా సోమవారం పులివెందుల మున్సిపాలిటీ పరిధిలోని అహోబిలాపురం గవర్నమెంట్ మెయిన్ హై స్కూల్ నందు మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ ప్రసాద్ ఆధ్వర్యంలో రహదారి భద్రత నియమాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మైనర్లు వాహనాలు నడిపిన ఎడల తల్లిదండ్రులకు శిక్ష తప్పదు అని, అంతేకాకుండా అపరాధ రుసుము విధించడం జరుగుతుందని, విద్యార్థులకు రోడ్డు భద్రత నియమాలపై అవగాహన కలిగి ఉండాలని, తల్లిదండ్రులు పిల్లలకు వాహనాలు ఇవ్వకూడదని, విద్యార్థులు రోడ్డు భద్రతపై అవగాహన పెంచుకోవాలని, చదువుపై శ్రద్ధ పెట్టాలని, అతి వేగం, నిర్లక్ష్యం వల్ల ప్రమాదాలు చోటు చేసుకుంటున్నాయని, ప్రతి ఒక్కరూ ప్రమాదాల నివారణకు పాటు పడాలని, వాహనాలను నడిపే సమయంలో జాగ్రత్తలు తీసుకోవాలని సూచనలు సలహాలు అందిస్తూ, స్కూల్ విద్యార్థులకు రహదారి భద్రత గురించి క్విజ్ మరియు ఎస్సేఏ రైటింగ్ నిర్వహించి వారికి బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో హెడ్మాస్టర్ బి శ్రీనివాసుల రెడ్డి, ఎంఈఓ చంద్రశేఖర రావు, మరియు స్కూల్ సిబ్బంది ఎంఈఓ కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## కడప బాలోత్సవంలో వేంపల్లి శ్రీ చైతన్య హైస్కూల్ విద్యార్థుల విజయం



వేంపల్లె మేజర్ న్యూస్ : ఫిబ్రవరి 2,3 వ తేదీలలో కడపలో నిర్వహించబడిన జిల్లా స్థాయి బాలోత్సవం సాంస్కృతిక మరియు ప్రతిభా పోటీలలో శ్రీ చైతన్య హైస్కూల్ (వేంపల్లి) విద్యార్థులు అద్భుత ప్రదర్శనను కనబరిచారు. ఈ పోటీలలో 150 పాఠశాలల నుండి 2000 పైగా విద్యార్థులు పాల్గొనగా, మా పాఠశాల నుండి 140 మంది విద్యార్థులు 19 విభాగాల్లో పోటీ చేసి 10 విభాగాల్లో ప్రథమ స్థానం సాధించారు. శాస్త్రీయ నృత్యం, ఫోక్ డాన్స్, చిత్రలేఖనం, క్లే ఆర్ట్, ఇంగ్లీష్, తెలుగు, ఉర్దూ నిబంధ రచన, సైన్స్ ఎగ్జిబిషన్ వంటి వివిధ విభాగాల్లో విద్యార్థులు అద్భుతంగా ప్రతిభను ప్రదర్శించారు. శాస్త్రీయ నృత్యం, ఫోక్ డాన్స్, చిత్రలేఖనం విభాగాల్లో ప్రథమ స్థానాలు సాధించగా, సైన్స్ ఎగ్జిబిషన్ విభాగంలో 3వ స్థానం సాధించారు. పాఠశాల కరెస్పాండెంట్ బి. చక్రపాణి రెడ్డి మరియు ఉపాధ్యాయులు తల్లిదండ్రులు ఈ విజయాలను చూసి హర్షం వ్యక్తం చేస్తూ, విద్యార్థుల భవిష్యత్తుకు మరిన్ని విజయాలు వస్తాయని ఆకాంక్ష చెందారు. ఈ విజయాల ద్వారా శ్రీ చైతన్య హైస్కూల్ తన విద్యా, సాంస్కృతిక రంగాలలో మరిన్ని విజయాలను సాధించేందుకు కట్టుబడినట్లుగా పాఠశాల కరెస్పాండెట్ తెలిపారు.

### వసంత పంచమి వేడుకలు

ఈ రోజు శ్రీ చైతన్య పాఠశాలలో వసంత పంచమీ పూజ ప్రత్యేకంగా నిర్వహించబడింది. ఈ సందర్భంగా అనేక మంది తల్లిదండ్రులు తమ పిల్లలతో కలిసి అక్షరాభ్యాసం నిర్వహించారు. ఇది విద్యా ప్రారంభం కోసం ప్రత్యేకమైన కార్యక్రమంగా నిలిచింది.

## కొణిదెల నాగబాబును కలిసిన శ్రీరామ రామాంజనేయులు,హరిహరన్



**మదనపల్లె టౌన్,మేజర్‌న్యూస్** : సోమలలో ఆదివారం జరిగిన జనసేన పార్టీ భారీ బహిరంగ సభకు ముఖ్య అతిథిగా హాజరైన ఆ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కొణిదెల నాగబాబును మదనపల్లి పట్టణానికి చెందిన జనసేన పార్టీ సీనియర్ నాయకులు శ్రీరామ రామాంజనేయులు,ఆయన తనయుడు శ్రీరామ హరిహరన్ మర్యాదపూర్వకంగా కలిశారు.ఇందులో భాగంగా వారిని నాగబాబు ఆప్యాయంగా పలకరించి యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా శ్రీరామ రామాంజనేయులు మాట్లాడుతూ సోమలలో జరిగిన జనసేన పార్టీ భారీ బహిరంగ సభ విజయవంత మైందని,నాగబాబు ప్రసంగం అద్భుతంగా ఉందని తెలిపారు.జనసేన పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా నాగబాబు సమర్థవంతంగా నిర్వర్తిస్తున్నారని, జనసేన పార్టీ అధినేత ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్,ఇతర నాయకులతో కలిసి పార్టీ బలోపేతానికి కృషి చేస్తున్నారని కొనియాడారు.పార్టీ బలోపేతానికి మదనపల్లి నియోజకవర్గంలో తాము చేస్తున్న కార్యక్ర మాలను వివరించగా ఆయన ప్రత్యేకంగా అభినందించారన్నారు.నాగబాబు సూచనలు,సలహాలతో జనసేన పార్టీ బలోపేతానికి అహర్నిశలు శ్రమిస్తామని ఆయన స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ రాయలసీమ కో-ఆర్డినేటర్ దారం అనిత పాల్గొన్నారు.

## జాతీయ స్కేటింగ్ పోటీలలో గోల్డ్ మెడల్ సాధించిన రాజంపేట విద్యార్థులు




**రాజంపేట మేజర్‌న్యూస్:** మధురైలో జనవరి 31, ఫిబ్రవరి 1, 2 తేదీలలో జరిగిన జాతీయ స్కేటింగ్ పోటీలలో అన్నమయ్య జిల్లా రాజంపేటకు చెందిన ఇద్దరు విద్యార్థులు గోల్డ్ మెడల్ సాధించారు. మేదూరి లక్ష్మీ స్నేహిత అండర్- 4 క్వాడ్ రిలే రేస్ 200 మీటర్లలో గోల్డ్ మెడల్ సాధించారు. శౌర్య సింహ వర్మ అండర్- 6 క్వాడ్ రిలే రేస్ 200 మీటర్లలో గోల్డ్‌మెడల్‌సాధించారనికోచ్‌వినోద్‌కుమార్‌తెలిపారు. వీరు రాజంపేటలోని వికే స్కేటింగ్ అకాడమీలో ఆరు నెలల నుంచి శిక్షణ పొందుతున్నారు. గత నెలలో తిరుపతిలో జరిగిన స్కేటింగ్ పోటీలలో వీరు గోల్డ్ మెడల్ సాధించి, జాతీయ స్థాయికి ఎంపికయ్యారు అని కోచ్ తెలిపారు.

# మిట్స్ కళాశాలలో రెండురోజుల హ్యాండ్స్-ఆన్ వర్క్‌షాప్





**కురబలకోట,మేజర్ న్యూస్ :** మదనపల్లె సమీపంలోని మదనపల్లె ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ సైన్స్ (మిట్స్ కళాశాల) నందు కోడ్ క్రాఫ్ట్ : ఎ డీప్ డైవ్ ఇన్‌టు జావా డెవలప్‌మెంట్ అను అంశంపై రెండు రోజుల హ్యాండ్స్-ఆన్ వర్క్‌షాప్‌ను బి.టెక్ విద్యార్థులకు నిర్వహించింది.కళాశాలలోని కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజనీరింగ్ విభాగం వారు ఈ వర్క్ షాప్ ను నిర్వహించారు.జావాలో పాల్గొనేవారి ప్రోగ్రామింగ్ నైపుణ్యాన్ని పెంపొందించడం,స్ప్రింగ్ మరియు హైబర్నేట్ వంటి ప్రాథమిక భావనలు,అధునాతన ఫ్రేమ్‌వర్క్‌లను కవర్ చేయడం లక్ష్యంగా (ఐఎస్ టిఈ) స్టూడెంట్ చాప్టర్‌తో కలిసి కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజనీరింగ్ విభాగం ఈ కార్యక్రమాన్ని నిర్వహించిందని కళాశాల వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ రామనాథన్ అన్నారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కళాశాల పూర్వవిద్యార్థి చెన్నైలోని ఎల్ అండ్ టి టెక్‌లో టెక్నికల్ లీడ్ అయిన అలుమూరి సుబ్రహ్మణ్యం పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జావా డెవలప్‌మెంట్‌లో మెరుగైన ఉద్యోగ అవకాశాలు ఉన్నాయని,విద్యార్థులు జావా టెక్నాలజీపై అవగహన పెంచుకోవాలన్నారు.ప్రోగ్రామింగ్‌లో ప్రాక్టికల్ లెర్నింగ్ యొక్క ప్రాముఖ్యతను ఆయన విద్యార్థులకు వివరించారు.ఐటి పరిశ్రమలో కెరీర్ విజయానికి జావాపై పట్టుసాధించడం చాలా ముఖ్యమని,విద్యా పరిజ్ఞానం మరియు పరిశ్రమ పద్ధతుల మధ్య అంతరాన్ని తగ్గించడంలో ఇటువంటి వర్క్‌షాప్‌ల పాత్ర చాలా ఉంటుందనన్నారు.జావా ఆధారిత అప్లికేషన్‌లను కోడింగ్ చేయడం,డీబగ్గింగ్ చేయడం మరియు అమలు చేయడంపై ఆచరణాత్మక అంతర్దృష్టులను పొందారు,వాస్తవ ప్రపంచ సాఫ్ట్‌వేర్ అభివృద్ధికి అవసరమైన నైపుణ్యాలను విద్యార్థులకు అందించారు.ఈ కార్యకమంలో కళాశాల సి.ఎస్.ఈ విభాగాధిపతి డాక్టర్ శ్రీదేవి,ఐఎస్ టిఈ కో-కోర్డినేటర్ దివ్య,డాక్టర్ ఆర్.నిత్య మరియు కె.సతీష్ లు పాల్గొన్నారు.

# సెవెన్ హిల్స్ పాఠశాలలో ఆకట్టుకున్న వసంత పంచమి వేడుకలు

– ముఖ్యఅతిథిగా హాజరైన మునిగోటి శ్రీనివాసశర్మ






**మదనపల్లె టౌన్,మేజర్ న్యూస్ :** పట్టణంలోని సెవెన్ హిల్స్ ఆంగ్ల మాధ్యమ ఉన్నత పాఠశాల నందు సోమవారం వసంత పంచమి సందర్భంగా సరస్వతి దేవికి పూజా కార్యక్రమాలు పాఠశాల కరస్పాండెంట్ కె.రఘునాథ రెడ్డి,ప్రధా నోపాధ్యాయురాలు కె.సరోజమ్మల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహిం చారు. ఇందులో భాగంగా మదనపల్లె అఖిల బ్రాహ్మణ సేవా సమాఖ్య పూర్వ అధ్యక్షుడు మునిగోటి శ్రీనివాసశర్మచే పూజాకార్యక్రమాలు చేయించి,రేణుక శివకుమార్ దంపతుల కుమారుడు బండి దీక్షంద్ ఆదిత్యకి అక్షరాభ్యాసం చేయించారు.ఈ సందర్భంగా విశ్రాంత ప్రధానోపాధ్యాయులు మునిగోటి శ్రీనివాస శర్మ ప్రస్తుతం 9వ తరగతి చదువుతున్న విద్యార్థులకు విద్యార్థుల కర్తవ్యాన్ని తెలియ చేశారు.తరగతి గదిలో ఉపాధ్యాయులు పాఠ్యాంశం బోధించే సమయంలో విద్యార్థులు పాఠ్యాంశాన్ని శ్రద్ధగా వినాలని,విన్నటువంటి అంశాన్ని సహ విద్యా ర్థులతో చర్చించాలని,చర్చించిన అంశాలను బాగా చదవాలనీ, చదివిన అం శాన్ని పరీక్షలలో బాగా రాయాలని తెలియజేశారు. వినడం, మాట్లా డడంచద వడం,వ్రాయడంఈఅంశాలనుఎవరైతే చక్కగా అనుసరిస్తారో వారు తప్ప కుండా విజయావకాశాలుపొందుతారని,ఉన్నతశ్రేణిలోఉత్తీర్ణతచెందుతారని తెలియ జేశారు. పాఠశాల విద్యార్థులు, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# ప్రతి ఒక్కరూ ప్రకృతి వ్యవసాయ ఉత్పత్తులను ఆహారంగా తీసుకోవాలి

**సంబేపల్లి మేజర్ న్యూస్ :** ప్రతి ఒక్కరూ పకృతి వ్యవసాయ ఉత్పత్తులను తమ ఆహారంగా తీసుకో వాలని జూనియర్ పవన్ కుమార్ అన్నారు. సోమవారం మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయం నందు పకృతి వ్యవసాయ ఉత్పత్తుల విక్రయ వీక్లీ స్టాల్ ను ప్రారంభించారు ఈ సంద ర్భంగా ఆయన మాట్లాడుతూ సమాజంలో ప్రజ లందరూ వివిధ ఆరోగ్య కారణాలతో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని దీనికి కారణం రసాయనిక ఎరువులు రసాయన పురుగు మందుల ద్వారా పండించే ఉత్పత్తులు ఆహారంగా తీసుకోవడం వల్ల మనిషి శరీరంలో ఉన్న ఆర్గాన్స్ ఇన్ బాలన్స్ వల్ల అనేక ఆరోగ్య సమస్యలకు గురవుతున్నారు దీనివల్ల అధిక సంఖ్యలో హాస్పిటల్ కి వెళ్లడం వస్తుందన్నారు ఆహారమే మానవునికే దివ్య ఔషధమని అన్ని రకాల



పోషకాలు మినరల్స్ కూరగాయల్లో ఉన్నదని వాటిని పకృతి వ్యవసాయ పద్ధతుల్లో పండించి ఆహారంగా తీసుకున్నట్లయితే వారి జీవన ప్రమాణం పెరిగి ఆరోగ్యంగా జీవించగలరని అన్నారు సర్పంచ్ నాగేశ్వర్ నాయుడు మాట్లాడుతూ మండలంలోని ప్రతి ఒక్కరూ వారికున్న భూమిలో కనీసం 20 సెంట్లు భూమిలో కూరగాయలు పండించుకొని వారి ఆహారంగా తీసుకొని నిరంతర ఆదాయం వచ్చే విధంగా ప్రణాళికలు చేసుకోవాలని భూమిలేని నిరుపేదలు వారి ఇంటి దగ్గర కరెంటు తోటలు నిర్వహించి వాటి ద్వారా వచ్చినటువంటి కూరగా యల్ని ఆ కుటుంబ ఆహారంగా తీసుకోవాలని తెలియజేశారు మండల వ్యవసాయ శాఖఅధికారి మాట్లాడుతూ ప్రతి రైతు వారు సాగు చేస్తున్న పొలాలను పకృతి వ్యవసాయంలో సాగు చేయాలని అలాగే ప్రతి సోమవారం వీక్లీ స్టాల్ అందుబాటులో ఉంటుందని మండలంలో పని చేస్తున్నటువంటిప్రతి ఒక్క ఉద్యోగి వారికి కావలసిన కూరగాయల్ని ఇష్టాల నుండి కొనుగోలు చేయాలని ఆయన తెలియజేశారు ఈ కార్యక్రమంలో మండల ఇంచార్జ్ మానస మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ దిలీప్ కుమార్ పలువురు అధికారులు పాల్గొన్నారు.

# అన్నదానం గొప్ప పుణ్య కార్యక్రమం

మంత్రి సతీమణి మండిపల్లి హరితమ్మ

**సంబేపల్లి మేజర్‌న్యూస్ :** అన్నదానం గొప్ప పుణ్య కార్యక్రమం అని రాష్ట్ర రవాణా యువజన క్రీడా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి సతీమణి మండిపల్లిహరితమ్మ అన్నారు సోమవారం మాగమాసం మొదలైన సందర్భంగా బొగ్గులవారిపల్లి కి చెందిన మండిపల్లి అభిమానులు పిలుపుమెరకు సంబేపల్లి మండల కేంద్రంలో శివాలయంలో స్వామి వారి అభిషేకం మరియు అన్నదానం కార్యక్రమంలో వారు ముఖ్య అతిధిగా పాల్గొన్నారు ,ఈ సందర్భముగా వారు మాట్లాడుతు శివాలయం లో ప్రతి సోమవారం అన్నదానం కార్యక్రమం నిర్వహి ంచడం చాలా మంచి శుభ పరిణామం అని అలాగే ఈ రోజు మాఘ మాసం సందర్భంగా అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేయడం అభినందని యమనీ వారు అన్నారు.ప్రతి ఒక్కరు భక్తి భావం అలవర్చుకొని సమజానికి ఉపయోగపడే మంచి పనులు చేయాలని సూచించారు , టీడీపీ నాయకులు కార్యకర్తలు



మరియు ఆలయ ప్రధాన అర్చకులు హరితమ్మకి ఘనస్వాగతం పలికి ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఈకార్యక్రమంలో టీడీపీమండలనాయకులుమాజీ సర్పంచ్ నాగేశ్వరనాయుడు, యువ నాయకులు వేణుగోపాల్ నాయుడు ,రమేష్ యాదవ్ టీడీపీ కార్యకర్తలు పాల్గొన్నారు.